



RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 127 | సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | శనివారం - 27 - జూన్ - 2026 | వెల రూ. 5 /-


# మూసీ బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రాజెక్టు పరిధిలోని భూసేకరణ కోసం బాధితులకు పరిహారం లేదా టీడీఆర్ ఇవ్వాలని నిర్ణయం.
- నెక్లెస్ రోడ్డులో ప్రజల సందర్శనార్థం 'మూసీ ఎక్స్ పీరియన్స్ సెంటర్' ఏర్పాటుకు సీఎం సూచన.
- ఉన్నతాధికారుల సమక్షంలో మూసీ రివర్ ఫ్రంట్ మొదటి దశ పురోగతిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్ష.



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు మొదటి దశ పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మూసీ మొదటి దశ ప్రాజెక్ట్ పైన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా, మూసీ రివర్‌బెడ్‌లో ఉన్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే ప్రాజెక్టులో భాగంగా అవసరమైన చోట భూ సేకరణ కోసం ఆసక్తి ఉన్న వాళ్లకు టీడీఆర్ ఇవ్వాలని లేదా పరిహారం చెల్లించాలని స్పష్టం చేశారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం తీసుకుంటున్న....

2

## తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..

- ఈ నెల 30తో ప్రస్తుత సీఎస్ రామకృష్ణారావు పదవీకాలం పూర్తి
- 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు
- ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు
- జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరణ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవలే కేంద్ర సిబ్బంది, శిక్షణా ....

2

## రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు..

### బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

- రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలే లక్ష్యంగా బీజేపీ విమర్శలు
- 'లాపతా రాహుల్' పేరుతో సామాజిక మాధ్యమాల్లో పోస్టర్లతో క్యాంపెయిన్
- రాహుల్ టూర్ల ఖర్చుపై అనుమానాలు వ్యక్తం చేస్తున్న కమలదళం
- రాహుల్ ప్రపంచస్థాయి నాయకుడని కాంగ్రెస్ కౌంటర్



**నేటి శుభోదయ, ముంబై :** ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తరచూ చేపడుతున్న విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ మేరకు 'మిస్సింగ్ రాహుల్ (లాపతా రాహుల్)' పేరుతో సరికొత్త పోస్టర్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఆయన పర్యటనల కోసం చేస్తున్న ఖర్చులపై ప్రశ్నలు సంధిస్తూ సామాజిక మాధ్యమాల్లో ఈ క్యాంపెయిన్‌ను ఉద్ధృతం చేసింది. ఈ ప్రచారంలో ...

2

## హైదరాబాద్ 'గోల్డ్ మ్యాన్' పై చీటింగ్ కేసు

- 'గోల్డ్ మ్యాన్' సూర్య భాయ్‌పై చీటింగ్ ఆరోపణలతో కేసులు
- సీఎం, పోలీస్ కమిషనర్ పేర్లు చెప్పి బంగారం ఇప్పిస్తానని మోసం
- రూ.32 లక్షలు తీసుకుని బాధితులను బెదిరించినట్టు ఫిర్యాదు



2

## ఆపరేషన్ సిందూర్ అమరవీరులను ప్రకటించిన కేంద్రం

### - జాబితాలో తెలుగు వీరుడు కూడా!

- పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్
- ఆరుగురు అమరవీరుల పేర్లను ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ లోని గ్రానైట్ పలకలపై పేర్లు
- అగ్నివీర్ మురళీ నాయక్ ను అమరవీరుడిగా ప్రకటించిన కేంద్రం

2



## వెనెజువెలాకు భారత్ భారీ సాయం



- ఐఏఎఫ్‌కు చెందిన రెండు సీ-17 విమానాల్లో వైద్య సామగ్రి
- భీష్మ క్యూబ్‌లు, మందులు, 35 టన్నుల సహాయ సామగ్రి
- బయలుదేరిన 41 మంది వైద్య బృందం
- 235కు చేరిన మృతుల సంఖ్య
- వేలాది మంది గల్లంతు
- వెనెజువెలాకు అండగా ఉంటామని భారత్ హామీ

2

## రాముడి పేరుతో మోసం.. సహించేది లేదు - యోగి హెచ్చరిక

- రామమందిర విరాళాల దుర్వినియోగంపై స్పందించిన యోగి ఆదిత్యనాథ్
- ఈ కేసులో జీరో టాలరెన్స్ విధానమే అమలు చేస్తామని స్పష్టీకరణ
- సిట్ నివేదిక అందిన వెంటనే చర్యలు చేపట్టామని వెల్లడి
- ప్రజల విశ్వాసంతో చెలగాటం ఆడేవారిని ఉపేక్షించబోమని హెచ్చరిక
- విపక్షాలపైనా యోగి విమర్శలు
- కేసులో ఇప్పటికే ఎనిమిది మంది అరెస్ట్

2



## కొండెక్కిన కోడిగుడ్డు

### - రూ.10కి చేరే అవకాశం



- తెలంగాణలో భారీగా పెరిగిన కోడిగుడ్డు ధరలు
- రిటైల్ మార్కెట్లో రూ.8కి చేరిన గుడ్డు ధర
- తీవ్రమైన వేసవికి ఉత్పత్తి తగ్గడమే ప్రధాన కారణం
- దాణా, మందుల ఖర్చులు పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణం
- ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకాలపై తీవ్ర ప్రభావం

2

## 27 రోజుల జైలు నిర్బంధం తర్వాత..

## కేటీఆర్‌ను కలిసిన బాల్క సుమన్

- సింగరేణిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసు
- చంచల్‌గూడ జైల్లో 27 రోజులు ఉన్న బాల్క సుమన్
- బాల్క సుమన్‌కు ధైర్యం చెప్పిన కేటీఆర్



**నేటి శుభోదయ, సింగరేణి:** దాదాపు నెల రోజుల పాటు జైల్లో ఉన్న చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ గురువారం సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన సంగతి తెలిసిందే. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత ఈరోజు ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో ఆయనపై కేసు నమోదయింది. ఈ క్రమంలోనే ఆయనను అరెస్ట్ చేశారు. ఈ కేసుల వల్ల ఆయన ఏకంగా 27 రోజుల పాటు జైల్లో గడపాల్సి వచ్చింది. కేటీఆర్‌ను కలిసిన సందర్భంగా... తన జైలు అనుభవాలు, తదుపరి న్యాయపోరాటం గురించి చర్చించారు. ఈ కష్టకాలంలో పార్టీ తనకు అండగా నిలిచినందుకు కేటీఆర్‌కు థాంక్స్ చెప్పారు. బాల్క సుమన్‌ను కేటీఆర్ ఆత్మీయంగా హత్తుకుని, ధైర్యం చెప్పారు.

# మూసీ బాధితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి..**
రక్షణ శాఖ భూముల్లో ఉన్న నిర్మాణాలను రాష్ట్ర ప్రభుత్వమే తరలించాల్సి ఉంటుందని ఈ సమావేశంలో నిర్ణయించారు. నెక్లెస్ రోడ్డులో ప్రజల సందర్శనార్థం మూసీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, మూసీ ప్రాజెక్టులో భాగంగా చేపట్టబోయే పనులను ఆ సెంటర్‌లో ప్రతిబింబించడంతో పాటు, ప్రాజెక్టుపైన ప్రజల అభిప్రాయాలను కూడా సేకరించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

# తెలంగాణ ప్రభుత్వ కొత్త సీఎస్‌గా సంజయ్ జాజు..

**మొదటిపేజీ తరువాయి..**
తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ జాజు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. 1992 బ్యాచ్‌కు చెందిన సంజయ్ జాజు ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వంలో ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు ఇటీవలే కేంద్ర సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ  ఆయన్ను పేరెంట్ కేడర్‌కు బదిలీ చేసింది. మూడు రోజుల క్రితం ఆయన కేంద్ర సర్వీసుల నుంచి రిలీవ్ అయ్యారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న కే. రామకృష్ణారావు పదవీకాలం ఈ నెల 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో సంజయ్ జాజును రాష్ట్ర తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జులై 1 నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

# రాహుల్ గాంధీపై 'మిస్సింగ్' పోస్టర్లు..

## బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం

**మొదటిపేజీ తరువాయి..**
భాగంగా పలు సినిమా పోస్టర్లను మార్ఫింగ్ చేస్తూ బీజేపీ నేతలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. "ఛడ్ దే ఇండియా", "రాహుల్ ఇన్ పారిస్", "పరదేశ్" వంటి పేర్లతో వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదాను 'పర్యటనల నేత'గా మార్చాలని కొందరు బీజేపీ అధికార ప్రతినిధులు ఎద్దేవా చేశారు. ఢిల్లీ బీజేపీ యూనిట్ "స్వదేశ్ వర్సెస్ పరదేశ్" పేరుతో పోస్టర్ విడుదల చేయగా, గోవా బీజేపీ రాహుల్ గాంధీ థాయ్‌లాండ్‌లో విహారయాత్ర చేస్తున్నారా? అంటూ ప్రశ్నించింది. బీజేపీ నేతలు షెహజాద్ పూనావాలా, ఆర్పీ సింగ్ వంటి వారు రాహుల్ పర్యటనల ఖర్చు, పారదర్శకతపై తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు సుమారు 55 సార్లు విదేశీ పర్యటనలు చేశారని, వీటికి దాదాపు రూ.60 కోట్లకు పైగా ఖర్చయి ఉండవచ్చని వారు అంచనా వేశారు. ఆయన వెల్లడించిన ఆదాయానికి, ఈ పర్యటనల ఖర్చులకు ఏమాత్రం పొంతన లేదని, ఈ పర్యటనలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో బహిర్గతం చేయాలని వారు డిమాండ్ చేశారు. అయితే, బీజేపీ చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ పార్టీ అంతే ధీటుగా తిప్పికొట్టింది.

# కొండెక్కిన కోడిగుడ్డు..

## - రూ.10కి చేరే అవకాశం

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో సామాన్యుడి వంటగది బడ్జెట్‌పై అదనపు భారం పడింది. గత మూడు నెలలుగా నిరంతరంగా పెరుగుతున్న కోడిగుడ్డు ధరలు ప్రస్తుతం రికార్డు స్థాయికి చేరుకున్నాయి. రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8 పలుకుతుండగా, సమీప భవిష్యత్తులో ఇది రూ.10కి చేరే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ ధరల పెరుగుదల సామాన్య ప్రజలతో పాటు ప్రభుత్వ మధ్యాహ్న భోజన పథకం అమలుపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (ఎన్‌ఈసీసీ) గణాంకాల ప్రకారం, హైదరాబాద్‌లో జూన్ 20–26 మధ్య హోల్‌సేల్ ధర రూ.6.35గా నమోదైంది. ఈ నెల ప్రారంభంలో రూ.5.55గా ఉన్న ధర క్రమంగా పెరుగుతూ వస్తోంది. ఫలితంగా రిటైల్ వ్యాపారులు ప్రాంతాన్ని బట్టి రూ.6.80 నుంచి రూ.8 వరకు విక్రయిస్తున్నారు. ఈ ఏడాది వేసవి తీవ్రతకు రాష్ట్రంలోని పౌల్ట్రీ ఫారాల్లో సుమారు 10 శాతం మేర కోళ్లు మృతి చెందడంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. దీనికి తోడు కోళ్ల దాణా, మందుల ఖర్చులు పెరగడం కూడా సరఫరాపై ప్రతికూల ప్రభావం చూపింది. ప్రస్తుతం ఒక్కో గుడ్డు ఉత్పత్తికి రైతుకు రూ.7 వరకు ఖర్చవుతుండగా, ఫాం గేట్ వద్ద మాత్రం రూ.6 మాత్రమే లభిస్తోందని జాతీయ ఉత్తర తెలంగాణ గుడ్ల సమన్వయ కమిటీ ఛైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తెలిపారు. గతంలో పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఎదురైన నష్టాలను ప్రస్తుత ధరల పెరుగుదల కొంతమేర భర్తీ చేస్తోందని ఆయన వివరించారు. మరోవైపు, తాము రూ.6.50 చొప్పున కొనుగోలు చేసి, రవాణా తదితర ఖర్చులు పోను నామమాత్రపు లాభంతో రూ.7కి అమ్ముతున్నామని చిల్లర వర్తకులు చెబుతున్నారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 4 కోట్ల గుడ్లు ఉత్పత్తి అవుతుండగా, అందులో సగం స్థానికంగా వినియోగమవుతున్నాయి.

# ఆపరేషన్ సిందూర్ అమరవీరులను ప్రకటించిన కేంద్రం

## - జాబితాలో తెలుగు వీరుడు కూడా!

**మొదటిపేజీ తరువాయి..**
జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన భయంకర ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం పాకిస్థాన్ గుండెల్లో దడ పుట్టేలా జరిపిన మెగా కౌంటర్ ఆపరేషన్ ‘ఆపరేషన్ సిందూర్’. ఈ పోరాటంలో సరిహద్దుల్లో వీరోచితంగా పోరాడి దేశం కోసం ప్రాణాలర్పించిన ఆరుగురు సైనిక సిబ్బంది పేర్లను భారత ప్రభుత్వం తొలిసారిగా అధికారికంగా డిక్లేర్ చేసింది. దేశ రక్షణ కోసం వారు చేసిన అత్యున్నత త్యాగానికి గుర్తుగా న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ (జాతీయ యుద్ధ స్మారకం) లోని ప్రత్యేక గ్రానైట్ పలకలపై వీరి పేర్లను శాశ్వతంగా చెక్కనున్నారు.

**ఆపరేషన్ సింధూర్‌లో అమరులైన ఆ ఆరుగురు భారత వీరులు వీరే:**
ఈ భీకర ఆపరేషన్‌లో భారత సైన్యానికి చెందిన ఐదుగురు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన ఒక సర్జెంట్ వీరమరణం పొందారు.

- సుబేదార్ మేజర్ పవన్ కుమార్ – హెడ్‌క్వార్టర్స్ 10 ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్.
- రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్ – 4వ బెటాలియన్, జమ్మూ అండ్ కశ్మీర్ లైట్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్.
- లాన్స్ నాయక్ దినేష్ కుమార్ – 5 ఫీల్డ్ రెజిమెంట్.
- అగ్నివీర్ మూడ్ మురళీ నాయక్ – 851 లైట్ రెజిమెంట్ (మన తెలుగు రాష్ట్రానికి చెందిన వీరుడు కావడం విశేషం).
- హవల్దార్ సునీల్ కుమార్ సింగ్ – 237 ఫీల్డ్ వర్క్‌షాప్.
- సర్జెంట్ సురేంద్ర కుమార్ – 39 వింగ్, భారత వైమానిక దళం.



సునీల్ కుమార్‌కు ‘వీరచక్ర’ – సురేంద్రకు ‘వాయుసేన మెడల్’: ఆపరేషన్ సిందూర్‌లో శత్రువుల స్థావరాలను ధ్వంసం చేస్తూ అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకుగానూ రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్‌కు మరణానంతరం దేశపు మూడవ అత్యున్నత సైనిక పురస్కారమైన ‘వీరచక్ర’ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా, స్కై ఆపరేషన్స్‌లో కీలక పాత్ర పోషించిన ఐఏఎఫ్ సర్జెంట్ సురేంద్ర కుమార్‌కు మరణానంతరం ‘వాయుసేన మెడల్’తో గౌరవించింది.

# హైదరాబాద్ 'గోల్డ్ మ్యాన్' పై చీటింగ్ కేసు

**మొదటిపేజీ తరువాయి..** సోషల్ మీడియాలో ఒంటినిండా బంగారంతో మెరిసిపోతూ 'గోల్డ్ మ్యాన్'గా గుర్తింపు తెచ్చుకున్న పి. సురేశ్ కుమార్ అలియాస్ సూర్య భాయ్‌పై హైదరాబాద్ పోలీసులు చీటింగ్ కేసులు నమోదు చేశారు. తక్కువ ధరకే దిగుమతి చేసుకున్న బంగారం ఇప్పిస్తానని చెప్పి పలువురిని మోసగించినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తనకు అత్యంత సన్నిహితులని నమ్మించి, మార్కెట్ రేటు కంటే తక్కువకే బంగారం ఇస్తానని చెప్పి డబ్బులు వసూలు చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. డబ్బులు తీసుకున్నాక బంగారం ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక బాధితుడి నుంచి రూ.32 లక్షలు వసూలు చేసిన సూర్య భాయ్, ఆ తర్వాత బంగారం ఇవ్వలేదు. బాధితులు అతని ఇంటికి వెళ్లి నిలదీయగా, వారికి మూడు ఐఫోన్లు ఇచ్చి, రూ.20 లక్షలకు చెక్కు రాసిచ్చాడు. అయితే, ఆ తర్వాత వారిని బెదిరించి ఫోన్లను తిరిగి లాక్కున్నట్టు బాధితులు తమ ఫిర్యాదులో వివరించారు. ఈ ఘటనపై మొదట అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు కాగా, కేసును నారాయణగూడ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. దీంతో పాటు పోలీసులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేసినందుకు గాను సూర్య భాయ్‌పై మరో కేసు కూడా నమోదైంది. అతను ఇచ్చిన సమాచారం అవాస్తవమని తేలడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. ఈ మోసాల వెనుక ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అత్తాపూర్‌లో నివసించే 34 ఏళ్ల సూర్య భాయ్, ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి, తెల్లటి దుస్తుల్లో గుళ్లకు వెళ్లే వీడియోలతో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యాడు. ఈ ఏడాది మార్చిలో ఆదాయపన్ను శాఖ అధికారులు అతనిపై దృష్టి సారించారు. అయితే, వారి తనిఖీల్లో అతను ధరించిన ఆభరణాల్లో చాలా వరకు నిజమైన బంగారం కాదని, చౌకబారు లోహాలతో చేసిన నకిలీవని తేలింది. తాను కోటి రూపాయల విలువైన నగలు ధరించినట్లు అతను చెప్పుకున్నప్పటికీ, అధికారులు జరిపిన విచారణలో వాటి విలువ కేవలం రూ.3 లక్షలు మాత్రమేనని తేలడం గమనార్హం.

# వెనెజువెలాకు భారత్ భారీ సాయం..

**మొదటిపేజీ తరువాయి..**
వరుస భూకంపాలతో తీవ్రంగా నష్టపోయిన వెనెజువెలాకు భారత్ అండగా నిలిచింది. బాధితులకు అత్యవసర సాయం అందించేందుకు ‘ఆపరేషన్ అమిస్తాద్’ (స్పానిష్‌లో అమిస్తాద్ అంటే స్నేహం) పేరుతో ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. ఈ మేరకు భారత వైమానిక దళానికి చెందిన రెండు సీ–17 గ్లోబ్‌మాస్టర్ విమానాల్లో వైద్య బృందం, భీష్మ క్యూబ్‌లు, మందులు, ఇతర సహాయ సామగ్రిని పంపింది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. వెనెజువెలా ప్రజలకు ఈ క్లిష్ట సమయంలో భారత్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. సహాయక బృందంలో 60 పారా ఫీల్డ్ హాస్పిటల్‌కు చెందిన 41 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో తొమ్మిది మంది వైద్యులు ఉన్నారు. అత్యవసర వైద్యం, శస్త్ర చికిత్సలు, ఇతర ఆరోగ్య సేవలు అందించేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. విదేశాంగ శాఖ అందించిన సుమారు ఆరు టన్నుల వైద్య సామగ్రి కూడా వెంట తీసుకెళ్లారు. అలాగే ఆరోగ్య మైత్రి ప్రాజెక్టు కింద రూపొందించిన రెండు భీష్మ క్యూబ్‌లను కూడా పంపించారు. ఇవి విపత్తుల సమయంలో తాత్కాలిక ఆసుపత్రులుగా ఉపయోగపడే ఆధునిక వైద్య యూనిట్లు. వెనెజువెలాలో బుధవారం నిమిషం వ్యవధిలో రెండు భూకంపాలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో ఇప్పటివరకు 235 మంది మృతి చెందారు. 1,500 మందికిపైగా గాయపడ్డారు. వేలాది మంది ఇంకా గల్లంతైనట్లు అక్కడి అధికారులు తెలిపారు. రాజధాని కరాకస్, లా గువైరా ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా, బ్రెజిల్, మెక్సికో, అర్జెంటీనా తదితర దేశాలు కూడా సాయాన్ని ప్రకటించాయి.

# రాముడి పేరుతో మోసం.. సహించేది లేదు

## - యోగి హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..** అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసులో నిందితులపై ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్ష చూపబోదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పష్టం చేశారు. సనాతన ధర్మం, ప్రజల విశ్వాసంతో చెలగాటం ఆడేవారిపై జీరో టాలరెన్స్ విధానమే అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని యోగి తెలిపారు. ‘‘అయోధ్య విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని ముందే చెప్పాం. విశ్వాసాన్ని దెబ్బతీసే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం’’ అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విపక్షాలపై కూడా యోగి తీవ్ర విమర్శలు చేశారు. ‘‘ఒకప్పుడు శ్రీరాముడు లేడని చెప్పినవారే ఇప్పుడు భక్తి గురించి మాట్లాడుతున్నారు. రామమందిర నిర్మాణాన్ని అడ్డుకునేందుకు కోర్టుల్లో పోరాడినవాళ్లే ఇప్పుడు విశ్వాసం గురించి మాట్లాడటం విచిత్రం’’ అని వ్యాఖ్యానించారు. రామమందిర విరాళాల దుర్వినియోగం కేసులో ఇప్పటికే ఎనిమిది మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆలయ విరాళాల నగదు నిర్వహణ, ఉద్యోగుల నియామకాలు, సీసీటీవీ పర్యవేక్షణ, బంగారం, వెండి



వంటి కానుకల నిర్వహణలో పలు అవకతవకలు జరిగినట్లు సిట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# మాదకద్రవ్యాలను సమాజానికి దూరం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

## - ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- **డ్రగ్స్, మత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరం**
- **ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజమే లక్ష్యం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్**
- **డ్రగ్స్ బారిన పడినట్లు అనుమానం వస్తే 1908 కు సమాచారం అందించాలి**
- **అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్**






**ఖమ్మం, నేటి శుభోదయ :** మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, బాధ్యతగా కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం ఖమ్మం నగరం మమత రోడ్డు లోని వివిసి టాటా సర్వీస్ సెంటర్ నుంచి లాకారం ట్యాంక్ బండ్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, పోలీస్, వివిధ శాఖల అధి కారులు, సిబ్బంది తో కలిసి రన్ లో కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు పాల్గొని స్ఫూర్తినిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత పాత్ర చాల కీలకమని, యువతకు ఉపాధి కల్పన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీగా నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే తక్షణమే అప్రమత్తం కావాలని అన్నారు.యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని, మాదకద్రవ్యాలు, మత్తు పానీయాలు సేవించడం వ్యాధి కంటే ప్రమాదకరమని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఒకరి జీవితం మాత్రమే ప్రభావితం కాదని, కుటుంబం, సమాజాన్ని నాశనం చేస్తుందని అన్నారు. డ్రగ్స్ నియంత్రణ కేవలం అధికారులు మాత్రమే చేయలేరని, ప్రజలంతా సమిష్టిగా ఉంటూ అధికారులకు సహకరిస్తేనే మెరుగైన ఫలితాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు.డ్రగ్స్ వాడకం ప్రారంభించక ముందే మనమంతా మేల్కొనాలని, యువత డ్రగ్స్ వంటి వాట్ని వెష్ట భవిష్యత్తు నాశనం చేసుకో వెళ్లకుండా దూరంగా ఉండాలని, తమ ఉజ్వల వద్దని సూచించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, ఆరోగ్యశాఖ, మాదకద్రవ్య నివారణ సంస్థలు, సమాజం అందరూ కలిసి సమిష్టిగా చైతన్యం పెంచినప్పుడే మాదకద్రవ్యాల ప్రమాదం నుంచి దూరంగా ఉంచి ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించగలుగుతామన్నారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని అన్నారు. యువత దృష్టి అంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తునమన్నారు. ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తుపదార్థాలు విక్ర యిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే 1908 కు సమాచారం అందిం చాలన్నారు. మీ వివరాలు గోప్యం గా ఉంచడం జరుగుతుందని అన్నారు. అనంతరం ప్రజలు, యువత, విద్యార్థులు, అధికారులతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం పై ప్రతిజ్ఞ చేశారు. తర్వాత "ఐయామ్ యాంటీ డ్రగ్ సోల్జర్స్" సెల్ఫ్ పాయింట్ వద్ద ఫోటోలు దిగడంతో పాటు సైన్ బోర్డు వద్ద సంతకాలు చేసి మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ రమణమూర్తి, ఎస్బి ఏసీపీ మహేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు, అధికారులు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ : సీఐ నరహరి




**కేశంపేట, నేటి శుభోదయ :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పుర స్కరించుకుని కేశంపేట మండలంలోని నిడుదవెళ్లి గ్రామంలో శుక్రవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశంపేట సీఐ నరహరి హాజరై యువతకు, గ్రామస్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ,, మాదకద్రవ్యాల వినియోగం యువత ఆరోగ్యంతో పాటు వారి భవిష్యత్తును కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన వారు విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. సమాజాన్ని డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో మద్యం విక్రయాల నియం త్రణకు ప్రజలు సహకరించాలని సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమా నాస్పద లింకులు, యాప్‌లను నమ్మి వ్యక్తిగత వివరాలు లేదా బ్యాంకు సమాచారం పంచుకోవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు రిజ్వానా బేగం మొహిజ్, పోలీస్ కానిస్టేబుల్ లక్ష్మయ్య, గ్రామ నాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్ జంగయ్య, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 22వ వార్డులో తాగునీటి సమస్యకు పరిష్కార దిశగా చర్యలు



**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్, మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి మరో ముందడుగు పడింది. వార్డు కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగో బోరులో మోటార్‌ను దిగవేయగా రెండున్నర ఇంచుల మేర నీటి ప్రవాహం రావడంతో స్థానికుల్లో ఆశలు పెరిగాయి. ఈ కొత్త బోర్ ద్వారా వార్డులో నెలకొన్న నీటి కొరతకు కొంత ఉపశమనం లభించే అవకాశ ముందని భావిస్తున్నారు.అదే సమయంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆలంప ల్లిలోని జడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల సమీపంలోని నీటి ట్యాంకును మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచారు. ట్యాంకు శుభ్రతతో విద్యార్థులు, స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.వార్డులో ప్రజల అవ సరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా మెరుగుదల కోసం మరిన్ని చర్యలు కొన సాగనున్నట్లు వార్డు ప్రతినిధులు వెల్లడించారు.

# మానవాళికి ప్రకృతి ప్రసాదించిన వరం

**ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ :** తాటిచెట్టు.... గ్రామీణ జీవన విధానంతో, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల సంస్కృతి తో విడదీయరాని బంధాన్ని కలిగివున్న తాటిచెట్టు మానవాళికి ప్రకృతి ప్రసాదించిన వరం అని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో కల్పవృక్షంగా పిలువబడే ఈ చెట్టుయొక్క ప్రతీ భాగం వేరు నుండి చిగురు వరకు మనుషులకు ఎంతో ఉపయోగ పడుతుందని పేర్కొంటూ పాఠకుల అవగాహన కోసం దీని విశిష్టత ను ఆయన "నేటి శుభోదయ" పత్రిక ప్రతినిధి కి తెలియ జేసారు. తాటిచెట్టు నుండి లభించే వివిధ పదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వేసవిలో లభించే తాటి ముంజలు చలువ చేస్తాయి. వడదెబ్బ తగలకుండా కాపాడటంలో శరీరంలో నీటి శాతాన్ని పెంచడంలో ఈ అద్భుతంగా పనిచేస్తాయి. పండిన తాటి పండ్ల నుండి రసం తీసి తాండ్ర, రొట్టె వంటి సాంప్రదాయ వంటలు తయారుచేస్తారు. తాటిగింజలను భూమిలో పాతి పెట్టడం ద్వారా లభించే తేగలు పౌష్టిక విలువలను కలిగి ఆరోగ్యప్రదాయనిగా ఉపయోగపడుతాయి. తాటి చెట్టు నుండి తీసే పచ్చికల్లు 'నీరా' ఔషధ గుణాలు కలిగి ఉంటుంది. తాటిరసంను మరిగించి తయారు చేసే తాటి బెల్లం , తాటి కలకండ ఆరోగ్య ప్రదాయిని. పూర్వ కాలం నుండి నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లపై కప్పు నిర్మాణం లో తాటిచెట్టు కాండాన్ని దూలాలుగా ఉపయోగిస్తారు. తాటి ఆకులు ఇంటిపై కప్పుగా ఉపయోగపడతాయి. తాటి విసనకర్రలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. తాటి ఆకులు బుట్టలు, చేతిసంచులు, చాపల తయారీకి పనికివస్తాయి. కాగితం కనుగొనబడని రోజుల్లో తాటి ఆకులపై అక్షరాలు లిఖించేవారు. వీటినే తాళపత్ర గ్రంధాలు అంటారు. రామాయణ, భారతాలు ఈ విధంగానే భద్రపర్చబడ్డాయి. తాటిచెట్టు ఎత్తుగా ఉండటం వల్ల వర్షాకాలం పిడుగులను ఇండ్లపై పడకుండా తమవైపుకు ఆకర్షించి రక్షణ



కలిగిస్తాయి. పక్షులకు ఆవాసం కలిగిస్తాయి. ఇంతటి విశిష్టతలు కలిగిన తాటిచెట్టును సంరక్షించి కొత్త మొక్కలు పెంచాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ అభిప్రాయపడ్డారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- **యువతే భారతదేశ భవిష్యత్తు**
- **విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహణ**

**ఖమ్మం, నేటి శుభోదయ :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఖమ్మంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శిక్షణ పొందుతున్న విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, కుటుంబ, సామాజిక అనర్థాలపై ప్రముఖులు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి శ్రీరక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ( జి.వి) ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల బారిన పడితే యువత తమ విలువైన జీవితాన్ని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. భారతదేశానికి యువతే వెన్నెముక అని, దేశాభివృద్ధికి యువశక్తి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా, ఇతరులను కూడా ఈ వ్యసనాల నుండి దూరంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.మానసిక వైద్య నిపుణులు కంభంపాటి నారాయణరావు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని, ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు పెరిగే అవకాశం ఉందని వివరించారు. జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను సానుకూల ఆలోచనలు, యోగా, ధ్యానం, మంచి అలవాట్ల ద్వారా అధిగమించాలని సూచించారు.విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు కోడిరెక్క ఉమాశంకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి విద్యతో



పాటు మంచి విలువలు కూడా అలవర్చుకోవాలని, మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.అడ్వకేట్ సమల బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అక్రమ వినియోగం, రవాణా, విక్రయం వంటి చర్యలు చట్టరీత్యా తీవ్రమైన నేరాలని, యువత చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.మై భారత్ ఖమ్మం అకౌంట్స్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ మాట్లాడుతూ దేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, వ్యసనాలకు బానిస కాకుండా నైపుణ్యాభివృద్ధి, సేవా కార్యక్రమాలు మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం విద్యార్థుల్లో విశేష చైతన్యాన్ని కలిగించింది.

# భద్రాచలం ఆలయ అభివృద్ధి పనులకు రంగం సిద్ధం

## - రూ.200 కోట్ల ప్రాజెక్టుకు సాంకేతిక పరిశీలన పూర్తి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటి శుభోదయ :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనులకు సంబంధించి కీలక ముందడుగు పడింది. రూ.200 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థకు చెందిన సాంకేతిక అధికారులు శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక పరిశీలనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలు, చేపట్టాల్సిన నిర్మాణ పనులు, సాంకేతిక అవసరాలు, అమలు విధానంపై అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టు అమలుకు అవసరమైన సాంకేతిక అంశాలను పరిశీలించి పనుల కార్యాచరణపై ప్రణాళిక రూపొందించారు.అభివృద్ధి పనులను శనివారం నుంచి అధికారికంగా ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు భద్రాచలం క్షేత్ర అభివృద్ధికి మరింత ఊతం లభించనుంది.

# బోనకల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభం

**- గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ పిలుపు**



**బోనకల్, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఈ సర్వేలో తప్పనిసరిగా పాల్గొని తన ఓటరు వివరాలను పరిశీలించుకుని, అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు కావడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. గ్రామ ప్రజలు సర్వే నిర్వహించే సిబ్బందికి పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రత్యేక సవరణ ద్వారా కొత్తగా అర్హత పొందిన వారి పేర్ల నమోదు, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలు చేపడతారని తెలిపారు. అర్హత ఉన్న ఒక్కరి పేరు కూడా జాబితాలో మిగలకుండా ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రజలకు విజ్ఞప్తి :** "ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవం.. ఓటరు జాబితాలో మీ పేరు సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోండి. ప్రత్యేక సమగ్ర సవరణలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణలో మీ వంతు బాధ్యతను నిర్వర్తించండి" అని గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అజ్మీర లక్ష్మణ్ , బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోల రాజేశ్వరి, రెవెన్యూ అధికారులు, బి ఎల్ వోలు మరియు సంబంధిత అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

**- ఏన్కూరు మండల ఇంచార్జ్ రాంపుడి రోశయ్య**



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఈ నెల 30 మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురం లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఏన్కూరు మండల ఇంచార్జ్ రాంపుడి రోశయ్య కోరారు. శుక్రవారం బద్రు తండా, ఏన్కూరు గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .....ఏన్కూరు మండలం నుండి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్,జిల్లా కమిటీ కార్యదర్శులు కొప్పుల ప్రభావతి రెడ్డి, తంబళ్ల సామేలు,భద్రతండ సర్పంచ్ బానోతు లక్ష్మ, ఉప సర్పంచ్ షేక్ గాలిబ్ సాహెబ్, ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ బానోతు భామన, బానోతు రాంబాబు, బడేటి కృష్ణ, దేవ్ సింగ్, లింగ్యా తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో ఘనంగా మొహర్రం పండుగ

**- పీరి లకు 25 ఏళ్లుగా దట్టీలు కప్పుతున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్**



**తలకొండపల్లి, నేటి శుభోదయ :** మొహర్రం రోజున పీరీలను ఊరేగించడం వెనుక గొప్ప చరిత్ర ఉంది. పూర్వకాలంలో కర్బల యుద్ధంలో హజరత్ ఇమామ్ హుస్సేన్,ఆయన అనుచరులు సత్యం కోసం ప్రాణాలర్పించారు. అమరవీరుల త్యాగాలను ధైర్యసాహసాలను స్మరిస్తూ ఈ పిరీ ల ను ఊరేగింపులో నిర్వహిస్తారు. యుద్ధంలో వారు ఉపయోగించిన ఆయుధాలు జెండాల రూపంలో పిరీ లను తయారు చేస్తారు. వారి బలిదానాన్ని ఆశయాలను స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో ఊరేగిస్తారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో కులమతాలకు అతీతంగా ఘనంగా పీర్ల పండుగ జరుపుకుంటారు, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ సియల్ శ్రీనివాస్ యాదవ్, పీర్ల పండుగ సందర్భంగా గత 25సంవత్సరాల నుంచి పీర్లకు దట్టీలు కప్పుతూ,సోదర భావంతో కులమతాలకు అతీతంగా,ఆప్యాయతలకు,నిలయంగా మొహరం పండుగ నిలుస్తుంది, పీర్ల పండుగ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, 4000,గ్రామ సర్పంచ్ వారనాసి రాములమ్మ తనయుడు యువ నాయకుడు వారనాసి వెంకటేష్ 6000, డిప్యూటీ సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,1000,పీర్లు నిలబెట్టిన నిర్వాహకులకు అందించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వారనాసి రాములమ్మ తనయుడు యువ నాయకుడు వారనాసి వెంకటేష్, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ ముజీబుర్ రహెమాన్, వార్డు సభ్యులు వట్టెల శేఖర్, ఎండి సుభాన్, శ్రీశైలం, కారోబార్ రవి, పార్టీ నాయకులు మోహన్ లాల్, సుల్తాన్. గణేష్ సంపత్ కుమార్, జగన్, నర్సింహా, అంజయ్య పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటమే బీఆర్ఎస్ లక్ష్యం

**- రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటి శుభోదయ :**
భద్రాచలం పట్టణంలోని తెలంగాణ హరిత హోటల్ లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, పార్టీ నాయకుడు మానే రామకృష్ణ పాల్గొని పలు రాజకీయ, ప్రజా సమస్యలపై మాట్లాడారు.ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్‌కు ఒక్కో పార్టీ కార్యకర్తను నియమించామని తెలిపారు. గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి ఓటరు జాబితా పరిశీలనతో పాటు స్థానిక ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పారు.పంచాయతీ ఎన్నికల అనంతరం ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామపంచాయతీలకు కార్మికుల వేతనాలు, వాహనాల ఇంధన ఖర్చులకు అవసరమైన నిధులు విడుదల కాలేదని ఆరోపించారు.భద్రాచలం ప్రాంతంలో ఇసుక ర్యాంపుల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని, రైజింగ్ కాంట్రాక్టర్ల దోపిడీని ప్రభుత్వం అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు.భద్రాద్రి జిల్లాకు చెందిన మంత్రులు



స్థానిక సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు హయాంలో ప్రకటించిన సంక్షేమ పథకాలను మళ్లీ అమలు చేయడానికి పార్టీ కృషి చేస్తుందని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రావులపల్లి పృధ్వి, ప్రభోద్ కుమార్, ఆకోజు సునీల్ కుమార్,పూర్ణచంద్ర రావు, ప్రదీప్,శివ,బాబీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుర్వేదిక్ వైద్యుడు డాక్టర్ పులి సురేష్ ను సన్మానించిన ఎన్ఎంఏ డాక్టర్స్ కమిటీ

**వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ :**
వైద్యవృత్తిని కేవలం వృత్తిగా మాత్రమే కాకుండా సామాజిక సేవ బాధ్యతగా స్వీకరించిన ఆయుర్వేదిక్ డాక్టర్ పులి సురేష్ అని నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్ఎంఏ) రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా, మరియు డాక్టర్ వేణుగోపాల్, అన్నారు.డాక్టర్ పులి సురేష్ చేసిన సేవలను గుర్తించి ఎన్ఎంఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, డాక్టర్ గుండా రవీందర్, డాక్టర్ మైదం రాజు అధ్యక్షతన హనుమకొండ నందు ఓ ప్రైవేటు హాలులో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్ఎంఏ) రాష్ట్ర మాజీ అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్యా, డాక్టర్ వేణుగోపాల్, విచ్చేసి మాట్లాడుతూ...వృత్తిరీత్యాలో డాక్టర్ సేవలు అభినందనీయమని తన సుదీర్ఘ ప్రస్థానంలో వరంగల్ నగరంలోని 26వ డివిజన్ ప్రాంతానికి చెందిన డాక్టర్ పులి సురేష్ –డాక్టర్ కరుణ శ్రీ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్, దంపతులకు ఒక కుమారుడు పులి అభిషేక్ బిటెక్ ఎంఎస్,– కోడలు డాక్టర్ సాయి సృజన యంబిబిఎస్ వీరి కుటుంబం, డాక్టర్ సురేష్ వైద్యవృత్తిని కేవలం వృత్తిగా మాత్రమే కాకుండా సామాజిక సేవ బాధ్యతగా స్వీకరించి ఎందరో నిరుద్యోగ యువతకు మార్గదర్శిగా నిలిచారు అని వారు తెలిపారు.

**సురేష్ చేసిన సామాజిక సేవలు**

వైద్య వృత్తి మరియు విద్య నేపథ్యం : వరంగల్ కేంద్రంగా విద్యను పూర్తి చేసుకుని అనంతలక్ష్మి ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజ్ నుండి పట్టభద్రులైన ఆయుర్వేద వైద్య రంగంలో తమదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా సంస్థాగత నాయకత్వంలో : 1992లో నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్ఎంఏ) స్థాపనల్లో కీలకపాత్ర పోషించి సెక్రటరీగా 1996 మరియు వైస్ ప్రెసిడెంట్ గా 2000, 2010 –12 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎన్ఎంఏ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి సంస్థాభివృద్ధికి విశేష కృషి చేశారు. ఈ నేపథ్యంలో సామాజిక సేవ కార్యక్రమాలు: 1992 నుండి 2018 వరకు గొర్రకుంటలోని ఆనంద ఆశ్రమ చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమానికి నిరంతరం అండగా నిలిచారు. అలాగే 200లకు పైగా ఉచిత ఆరోగ్య శిబిరాలు, 20 కి పైగా రక్తదాన శిబిరాలు, ఐ డొనేషన్, జనరల్ క్యాంపులు నిర్వహించి మానవీయతను చాటుకున్నారు.అలాగే నిరుద్యోగ యువతకు ఆశాకిరణం★: 1999లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద రంగంలో 500 కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మరియు నేడు బిఏఎంఎస్ అభ్యర్థులకు పిడిఎంఓ / యంఎల్ హెచ్ పి లో ఉద్యోగాల సాధనలో మీ కృషి మరువలేనిది.రెండు తెలుగు రాష్ట్రాల నుండి 200 మందికి పైగా వైద్యులకు జాతీయ స్థాయి ప్రవేట్ మెడికల్ కళాశాలలో అవకాశాలు



కల్పించడం విద్యార్థులకు కీలక పాత్ర పోషించారు.రాజకీయ మరియు వృత్తిపరమైన ప్రస్థానం : 2009లో రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజాసేవలో భాగస్వాములయ్యారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎన్నో పోరాటాలు లాఠీ చార్జీలు, లెక్కచేయకుండా ఉద్యమాన్ని ముందుకు నడుపుతూ. ఆనాడు పోలీస్ బలగాలు చుట్టుముట్టి ఉద్యమకారులను అరెస్టు చేసి, అక్రమ బైండోవర్ కేసులు బనాయించారు. అప్పటినుండి తెలంగాణ రాష్ట్రం సాధించిన వరకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్రియాశీలక పాత్ర పోషించారు. శాసనసభ మరియు పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కొరకు ముందుండి ప్రచారం నిర్వహించారు. ఎక్కడ అభ్యర్థి నిలబడితే అక్కడ నిజాయితీగా పని చేశారని ఆయన చేసిన పార్టీకి కృషి, ఎన్నడు మరువలేనిదని, గతంలో 2013 సంవత్సరంలో మొగుళ్ళపల్లి మండలంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో, అభ్యర్థులకు ప్రచారంలో ఉత్సాహంతో ముందు నడిచి సర్పంచులను గెలుపొందించుకోవడం ముందంజలో ఉన్నారు. ఈనాడు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం సీనియర్ నాయకులుగా వ్యవహరిస్తున్నారు.ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమకారులకు ఎంతో కృషి చేశారు.ఇప్పుడు పరిపాలిస్తున్న ప్రభుత్వంపై తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి. ఇళ్ల స్థలాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అనేక పోరాటాలు చేసిన ఘనత సురేష్ కు దక్కుతుందని చెప్పుకోవచ్చు.డాక్టర్ పులి సురేష్ ప్రస్తుతం గుంతకల్లులోని ఆది శివ ఆయుష్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ గా విద్య వైద్య రంగానికి విశేష సేవలు అందిస్తున్నారు.అందుకు ప్రజలు మీరు చేస్తున్న ఈ సేవలను సమాజానికి ముఖ్యంగా వైద్య రంగానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అభినందించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ మెడికల్ అసోసియేషన్ (ఎన్ఎంఏ) జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సి హెచ్ అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి డాక్టర్ ఇజ్జగిరి సురేష్, డాక్టరు హరి రమాదేవి,డాక్టర్ పులి అనిల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎర్ర ప్రియాంక,కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ అల్లం రమా తదితర డాక్టర్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహనకు జుంబా, ఏరోబిక్స్, 2కే రన్

**- ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్, కుమార్ ఎస్పీ స్నేహ మిశ్రా కాలే యాదయ్య**

**వికారాబాద్, నేటి శుభోదయ :**
అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ గ్రౌండ్‌లో జుంబా, ఏరోబిక్స్, 2కే రన్ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ అనన్య హాజరయ్యారు.జుంబా, ఏరోబిక్స్ ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం 2కే రన్‌కు జెండా ఊపి ప్రారంభించారు. బ్లాక్ గ్రౌండ్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా, బీజేఆర్ చౌరస్తా, ఎంఆర్పీ పెట్రోల్ పంపు వరకు సాగిన రన్ తిరిగి బ్లాక్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ప్రజలు, యువత, విద్యార్థులు, పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ నిర్మూలనకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ సరదాగా మొదలై జీవితాలను నాశనం చేసే మహమ్మారి అని అన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడిన వ్యక్తితో పాటు కుటుంబం కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ఈగల్ ఫోర్స్ ద్వారా కట్టుదిట్టమైన నియంత్రణ కొనసాగుతోందని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రుల్లో నిరంతర అవగాహన కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ డ్రగ్స్ వ్యసనం వ్యక్తి, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చ









రించారు. జిల్లాలో గంజాయి, సింథటిక్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. సమాచారం అందితే వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్యక్రమం అనంతరం క్రికెట్ టోర్నమెంట్ విజేతలైన పోలీస్ జట్టుకు, రన్నరప్‌గా నిలిచిన మున్సిపల్ జట్టుకు ట్రోఫీలు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ సచిన్ బసవరాజ్ గుట్టూర్, పలువురు పోలీస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీట్లు పూర్తిగా భర్తీ.. త్వరలో 'నో అడ్మిషన్స్' బోర్డు ఏర్పాటు

## - ప్రిన్సిపాల్ బండి రాజు




**నేరేడ్‌మెట్, నేటి శుభోదయ :** నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తున్న మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరో మైలురాయిని చేరుకుంది. దోస్త్ మూడో దశ సీట్ల కేటాయింపుతో 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిగ్రీ ప్రవేశాలు వంద శాతం పూర్తయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు తెలిపారు.కళాశాలలో అందుబాటులో ఉన్న మొత్తం 600 సీట్లు పూర్తిగా భర్తీ కావడంతో త్వరలో కళాశాల ప్రాంగణంలో 'నో అడ్మిషన్స్' బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు చూపుతున్న విశ్వాసానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.గత మూడేళ్లుగా కళాశాలలో ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. 2024లో 360 సీట్లు భర్తీ కాగా, 2025లో ఆ సంఖ్య 499కు చేరిందని, 2026లో ఏకంగా 600 సీట్లు పూర్తిగా నిండడం విశేషమన్నారు. నాణ్యమైన విద్యాబోధన, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి చేపడుతున్న కార్యక్రమాలు ప్రవేశాల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయని వివరించారు.వంద శాతం ప్రవేశాలు పూర్తికావడం కళాశాల చరిత్రలో ఒక ప్రత్యేక ఘట్టమని, దీనికి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల సమిష్టి కృషే కారణమని ప్రొఫెసర్ బండి రాజు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తూ విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు కల్పించేందుకు కళాశాల కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

# ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకుందాం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



**కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, నేటి శుభోదయ :** మన ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలను, ఆచారాలను ప్రతిఒక్కరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం, అనిశెట్టిపల్లి గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించిన బొడ్రాయి, ముత్యాలమ్మతల్లి పునప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక పూజల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఇటువంటి శుభకార్యాలు భక్తిభావంతో కూడిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందిస్తాయని, భవిష్యత్ తరాలకు మన మూలాలను అందిస్తాయని తెలిపారు. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ ప్రజలంతా సమిష్టి కృషితో, కలిసికట్టుగా ఉంటూ గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఇంతటి మహత్తరమైన పునప్రతిష్ఠ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఐక్యతతో విజయవంతం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అనంతరం ప్రతిష్ఠా మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అన్నదానం వంటి సత్కార్యాలు సమాజంలో సేవాభావాన్ని, మానవత్వాన్ని చాటుతూ ప్రజల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు వెంకట నర్సయ్య, రమణయ్య, వీరబాబు, నాగేశ్వర్రావు, వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీనివాసరావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోనెక్స్–సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ (అండర్-19) బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం



**నేరేడ్ మెట్, నేటి శుభోదయ :** హైదరాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణికొండలోని అదిరా బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా జూన్ 26 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న యోనెక్స్ – సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ (అండర్–19) బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ - 2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కానూరు వంశీధర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం. విజయంతో గర్వపడకుండా వినయంతో ఉండాలి. ఓటమి ని అపజయంగా కాకుండా విజయానికి పునాదిగా భావించి మరింత కృషి చేయాలి. క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, పట్టుదల ప్రతి క్రీడాకారుడిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయి. ప్రతి పోటీ ఒక కొత్త అనుభవాన్ని, కొత్త పాఠాన్ని నేర్పుతుంది. రాష్ట్రానికి, దేశానికి కీర్తి తీసుకొచ్చే క్రీడాకారులుగా ఎదగాలని యువత లక్ష్యంగా పెట్టుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదిరా బ్యాడ్మిం టన్ అకాడమీ వ్యవస్థాపకులు శిఖరం శ్రీనివాస్, శిఖరం సౌమ్య, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ ఎల్. రవికుమార్, అబ్జర్వర్ పీ. సుధాకర్ పాల్గొన్నారు.

# మొహరం పండుగ సందర్భంగా మెగా అన్నదానం



**ఖమ్మం, నేటి శుభోదయ :** మొహరం పండగా సందర్భంగా శుక్రవారం శుక్రవారిపేట సెంటర్ నందు శుక్రవారి పేట్ యూత్ ఆధ్వర్యంలో మెగా అన్నదానం నిర్వహించారు. నిర్వాహకులు వాజిద్ (చంటి) మాట్లాడుతూ మొహరం అంటే మా ఇస్లామిక్ పద్ధతిలో నూతన సంవత్సరం అని గత కొన్ని సంవత్సరాలుగా మా తాతలు మా నాన్నల కాలం నుండి మొహరం పండగ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని అదే విధంగా ఈరోజు కూడా సుమారు 2వేల నుండి మూడు వేల మంది వరకు పాల్గొన్నారని హిందూ ముస్లిమ్స్ కి అతీతంగా అన్నదానం నిర్వహించామని హిందూ ముస్లిం అంతా కలిసి ఈ కార్యక్రమం పాల్గొంటారని ఇక్కడికి వచ్చే వారందరి కూడా ఆ అల్లా దయ ఉండాలని మొహరం పండుగ రోజు పీర్ల ఊరేగింపు కూడా మంచిగా జరగాలని ఈ కార్యక్రమానికి సహకరించిన నా మిత్రులందరికీ కుడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు సాజిత్, మున్నా ఆవేజ్ ఆవే సలీం నాగోల్ తదితరులు పాల్గొన్నారు.

# తిర్లాపురం గ్రామంలో గణన (ఎన్యూమరేషన్) ఫారాల ఇంటింటి పంపిణీ ప్రారంభం



**ఖమ్మం, చింతకాని, నేటి శుభోదయ :** చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) లో భాగంగా ఎన్యూమరేషన్ (గణన) ఫారాల ఇంటింటి పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఓటరు తమకు అందిన ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి, అవసరమైన ధ్రువపత్రాలను జతచేసి సంబంధిత బీఎల్ఓకు నిర్ణీత గడువులోపు అందజేయాలని కోరారు. ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించి పూర్తి సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఎల్ఓలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు.




**ఏన్కూర్, నేటి శుభోదయ :**
ఏన్కూరు మండల పరిధిలోని భీమ్లా తండా గ్రామానికి చెందిన భూక్య బాలియా దశ దిన కర్మకు హాజరైన బిఆర్ ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు దావత్ బాలాజీ , మాజీ జెడ్పిటిసి బాదావత్ బుజ్జి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూక్య బాలియా గ్రామంలో చేసిన సేవలు స్మరించుకుంటూ ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శిరీష మల్సూర్ భీమా , భానోత్ పాపా, మాన్ సింగ్, ధారావత్ కృష్ణ ,బాబూలాల్, మాసారాం , కుమార్, వీరన్న, భాస్కర్, హుస్సేన్, హతీ రామ, బోడా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం మోహరం

## - సయ్యద్ మోహినుద్దీన్





**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
మోహరం పండుగ త్యాగానికి ప్రతిక అని బీజేపీ మైనారిటీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ అన్నారు. మొహరం సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు పీర్ల పండుగను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోహారం నెల అనేది ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి మరియు అత్యంత పవిత్రమైన నెల అయితే ఇది ఆనందంగా జరుపుకునే పండుగ కాదని అన్నారు మహ్మద్ ప్రవక్త మనుమడైన ఇమామ్ హుస్సేన్, కర్బాలా యుద్ధంలో చేసిన త్యాగానికి చిహ్నంగా ఈ మాసాన్ని సంతాప దినంగా, పవిత్రంగా భావిస్తారని అన్నారు,ఇస్లామిక్ నూతన సంవత్సరం ఇస్లామిక్ లూనార్ చంద్ర క్యాలెండర్ ప్రకారం మోహర్రం మొదటి నెల. దీనిని ఇస్లామిక్ నూతన సంవత్సరంగా పరిగణిస్తారని అన్నారు మొహర్రం పదవ రోజున ఆషూరా ఖానాలో కర్బాలా యుద్ధంలో హజ్రత్ ఇమామ్ హుస్సేన్, ఆయన కుటుంబ సభ్యులు అధర్మాన్ని, అన్యాయాన్ని ఎదిరించి ప్రాణత్యాగం చేశారని అన్నారు,తెలుగు రాష్ట్రాల్లో మోహర్రంను 'పీర్ల పండుగ' అని పిలుస్తారని అన్నారు,ఈ సమయంలో పంజా పీర్ల ప్రతిమలులను ఊరేగింపుగా తీసుకెళ్తారని,సంతాపం ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరిస్తూ తమ దుఃఖాన్ని వ్యక్తపరుస్తూ సంతాపం జరుపుకుంటారని,ఈ మాసంలో, ముఖ్యంగా 10వ తేదీన ఆషూరా నాడు ప్రత్యేకంగా ఉపవాస దీక్షలు పాటిస్తారని అన్నారు.

# గుండె చికిత్సకు రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత



**మల్కాజిగిరి,నేటి శుభోదయ :** గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం కోరిన బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2 లక్షల విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. మల్కాజిగిరి డివిజన్ సర్దార్ పటేల్ నగర్ కాలనీకి చెందిన అశోక్ కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల భారం భరించలేని పరిస్థితుల్లో ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరైంది.ఈ సందర్భంగా బోయిన్‌పల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని, వైద్య ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఇది ఆపన్నహస్తంగా మారుతోందని పేర్కొన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నీలం సతీష్, శ్రీకాంత్, ప్రభాకర్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** సిరికొండ మండలం జగదాంబ తాండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ రోజు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం బోరు బావి మోటారు బిగించి తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ మాలవత్ సుగుణ,ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వచ్చింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం గ్రామ పంచాయతీకి అత్యంత ప్రాధాన్యం. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తాము" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గణేష్, వార్డు సభ్యులు నితిన్, గంగాధర్, రవి నాయక్,యువ నాయక్ యూత్ సభ్యులు, , గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిట్స్ (మూర్ఛరోగం) తో వ్యక్తి మృతి





**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ నికి చెందిన శావుకు మురళి (50) గురువారం ఫిట్స్ (మూర్ఛరోగం) రావడం వల్ల శావుకు మురళి (50)అనే వ్యక్తి మిడ్జిల్ నుండి వెల్జాల్ వెళ్లే ప్రధాన రహదారి,వాడేలా గేటు సమీపంలో రోడ్డు దగరలో వాటర్ బాటిల్లో నింపుకోవడానికి వెళ్లి పిడ్స్ రావడంతో మృతి చెందడం జరిగింది. మురళి (ఆర్ టి సి) లో చాలా సంవత్సరాలు బస్సు డ్రైవర్ గా వున్నాడు..ఆరోగ్య కారణాల వల్ల గ్రామంలోనే ఉంంట్టు .గ్రామంలో ప్రతి ఒక్కరితో స్నేహభావంతో ఉంటూ జీవనం కొనసాగుతున్న తరుణంలో పిడ్స్ వచ్చి చని పోవడంతో బాధపడుతున్న కుటుంబ సభ్యులు, స్నేహితులు, మురళి చనిపోయిన విషయం తెలుసుకున్న మిడ్జిల్ మండల పోలీస్ లు పోస్టుమార్టం చేయడానికి బాడిని జడ్చర్ల కు తరలించి శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని, నేటి శుభోదయ :** మంథని మండలం సిద్దపల్లి గ్రామంలో ఎల్పుల మణికంఠ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎల్పుల చంద్రయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. సిద్దపల్లి గ్రామం మాజీ సర్పంచ్ మబ్బు ఒదమ్మకు ఇటీవల చెయ్యి ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ఆయన వెంట శ్రీనివాస్ యాదవ్, శంకర్ లాల్, శంకర్ గౌడ్, రవీందర్ ఉన్నారు.

## ఖమ్మం శ్రీ శ్రీ హోటల్ నందు హైదరాబాద్ జూబ్లీహిల్స్ వారి తిరుమల జువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం



**ఖమ్మం, నేటి శుభోదయ :** హైదరాబాద్ లో ప్రముఖ బంగారు, వజ్రాల షోరూం తిరుమల జ్యువలరీస్, బంజారా హిల్స్ వారు శ్రీ శ్రీ శ్రీ హోటల్ ఖమ్మం నందు 26,27,28 తేదీలలో నిర్వహిస్తున్న ఆభరణాల ఎగ్జిబిషన్ ని ఖమ్మం మాజీ తాజా మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభరించారు. స్థానిక మహిళలు పెద్దఎత్తున ఎగ్జిబిషన్ ను సందర్శిస్తున్నారు. అదేవిధంగా 27, 28 తేదీలలో స్థానిక శ్రీ శ్రీ హోటల్ సెకండ్ ఫ్లోర్ నందు ఖమ్మం జిల్లా ప్రజల కొరకు ప్రముఖ బంగారం, వజ్రాల షోరూమ్ తిరుమల జూలరి బంజారాహిల్స్ వారు ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమం తిరుమల జెవెల్లెర్స్ యజమాని అమిత్, ఈశ్వరప్రగడ హరిబాబు, ఉష రాణి పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

### - కంఠం శిరీష కృష్ణారెడ్డి



**శామీర్ పేట, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లోని అలియాబాద్ మున్సిపాలిటీ పరిధి యాడారం గ్రామంలో కొమ్ము గౌరమ్మ–దశరథ, తలారి మంజుల–సత్యనారాయణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని గృహాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వేలాది కుటుంబాలు సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటున్నాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యుడు బీమిడి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఏ–బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్ పాల్గొన్నారు.చివరిగా మున్సిపల్ కౌన్సిలర్లు లింగోళ్ల హనుమాన్ దాస్, సామల జశ్వంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, మాజీ ఎంపీటీసీ సరసం అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు సుజాత రెడ్డి, ఏళ్ళ మల్లేష్, నాయకులు అబ్బాగౌని భాస్కర్ గౌడ్, కొమ్ము వినోద్, బుడేల్లి బాలయ్య, పోసిన నర్సింగరావు, కత్తి రమేష్, కిసరి భానుచందర్, లక్ష్మయ్యతో పాటు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సిరికొండలో వెల్‌నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :** సిరికొండ మండల కేంద్రంలో వెల్‌నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, న్యూరాలజీ, గైనకాలజీ వంటి వివిధ విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్హులైన పలువురికి ఉచిత హెల్త్ కార్డులను కూడా అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాయి చరణ్, ఉప సర్పంచ్ శోభన్, వెల్‌నెస్ ఆసుపత్రి ప్రతినిధులు, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

- ❖ విద్యార్థుల గ్రామాల్ని సందర్శించి తిరిగి పాఠశాలకు రప్పిస్తున్న డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావు.
- ❖ డిఎస్ నాగేశ్వరరావు కృషి కిఅభినందనలు వెల్లువ



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా హాస్టల్ మరియు పాఠశాలకు నేటికి రాకపోవడం వలన పాఠశాలకు దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి వారి గ్రామాలను సందర్శించి తిరిగి పాఠశాలకు చేర్పించే బాధ్యతను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మూలపోచారం పాఠశాల డిప్యూటీ వార్డెన్ డిఎస్.నాగేశ్వరరావు ఇంటి బాట పట్టారు . కొత్త మేడేపల్లి గ్రామం సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి సమావేశమై పిల్లలు పాఠశాలలకు దూరం కావడానికి గల కారణాలను తెలుసుకున్నారు .ప్రతి విద్యార్థులు తప్పనిసరిగా విద్యను కొనసాగించేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. నూతన విద్యార్థులను పాఠశాలలలో చేరుటకు వారు ప్రయత్నం చేశారు.బడికి దూరంగా ఉన్న విద్యార్థులను గుర్తించి మండలానికి సుదూర ప్రాంతాలైన జంపా నగర్, కొత్త మేడేపల్లి, ఊటవాగు, తుంగారం తదితర గ్రామాలను సందర్శించి వారి తల్లిదండ్రులతో పాటు అక్కడున్న గ్రామ పెద్దలతో మాట్లాడి పాత విద్యార్థులు అయిన సాయి చరణ్, మోహన్, నీల రామ్ నాయక్, సాయి వర్షిత్, భరత్, రవీందర్, మల్ల, గంగరాజు, దేవా, సునీల్, విజయ్, మురళి, గోపి అను విద్యార్థులను తిరిగి పాఠశాలకు రప్పించుటకు వారు ప్రయత్నం చేశారు. పాఠశాలకు పంపించడానికి వారి తల్లిదండ్రులు హామీ ఇచ్చారు. పలు గ్రామాలను సందర్శించి విద్యార్థులను పాఠశాలకు రప్పించడానికి వారు చేస్తున్న కృషిని తల్లీదండ్రులు , గ్రామస్తులు అభినందించారు.

## సర్ -2026 హౌస్ టు హౌస్ ఎన్యుమరేషన్ పురోగతిపై కమిషనర్ పరిశీలన



**ఖమ్మం, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ –2026) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హౌస్ టు హౌస్ ఎన్యుమరేషన్ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో ఫారాలు పంపిణీ చేశారు, ఇంకా ఎంత పని పెండింగ్‌లో ఉందనే వివరాలను సంబంధిత బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఓలు), సూపర్వైజర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేషన్ ఫారం నిర్ణీత గడువులోగా ఫారాల పంపిణీతో పాటు వివరాల సేకరణ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.అలాగే ప్రతి ఇంటికి ఎన్యుమరేషన్ ఫారాలు, అవగాహన కరపత్రాలు సక్రమంగా అందుతున్నాయా, ఫారం నింపే విధానాన్ని ఓటర్లకు స్పష్టంగా వివరిస్తున్నారా అనే అంశాలను పరిశీలించారు.

## ప్రధాన రహదారిపై ప్రమాదంగా మారిన నీటి మడుగు

### - సమస్యను పరిష్కరించాలి బీజేవైఎం డిమాండ్!

**తలకొండపల్లి, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై (2024) రెండు సంవత్సరాల క్రితం ఇక్కడే ఈ నీటి మడుగును తప్పించ బోయి ఎదురుగా వస్తున్న వాహనానికి గుద్ది అక్కడికక్కడే తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మార్ల వేణు 20 సంవత్సరాల యువకుడు మరణించడం చాలా బాధాకరం వారి కుటుంబనికి తీరని నష్టం జరిగింది. ఈ సందర్భంగా పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తలకొండపల్లి ప్రధాన రహదారిపై జరిగిన ఈ తప్పిదం వల్ల మహోన్నదారులు ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు.తప్పు ఎవరిది .రోడ్డు వేసిన కాంట్రాక్టర్ దా..రోడ్డు పరిచలించిన రోడ్డు రవాణా అధికారులదా..లేక పట్టించుకోని నాయకులదా...ఇక్కడ ప్రయాణం ప్రమాదంగా మారింది ఇలాంటి ప్రాణ నష్టం మరల ఇంకో కుటుంబానికి జరగ ముందే స్పందించి సమస్యను పరిష్కరించలని బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ డిమాండ్ చేయడం జరిగింది. మరియు రోడ్డు పై డివైడర్స్ యు టర్న్ దగ్గర ప్రమాద సూచికలను ఏర్పాటు చేయాలి.ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పుట్ట నాగారాజు, ఈసారి రమేష్, ఉప్పల అఖిల్,భాష మోని శ్రీధర్ లు పాల్గొన్నారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు ఆక్రమణ పై బహిరంగ చర్చకు రావాలి : ధీరావత్ పుష్పావతి

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :** తన కుటుంబం పై తప్పుడు ఆరోపణ లు చేస్తే సహించేది లేదని ధీరావత్ పుష్పావతి హెచ్చరించారు. మండలం లోని మంగాపురం తండా లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామంలో తన కుటుంబం భూ ఆక్రమణ చేసినట్లు కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తాను భూమి ఆక్రమణ జరిగినట్లు రుజువు చేయాలని సూచించారు. కొంత మంది రాజకీయం కోసం తమ పై' బురద చల్లుతున్నారని అన్నారు. సామాజిక సేవ తప్ప ఆక్రమణలు, అన్యాయం తమకు తెలియదన్నారు. గ్రామంలో కొంత మంది రహదారి ని అక్రమించారని తాము జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిందుకు తమ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఆక్రమణ పై బహిరంగంగా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేసి ఆక్రమణల నుంచి అన్నింటిని తిరిగి ప్రభుత్వం కు ఇచ్చేలా ముందుకు వస్తే తానే ముందుంటానన్నారు. దీనికి తోడు మతాలను రెచ్చగొడుతూ సోషల్ మీడియా లో అసభ్యంగా పోస్టులను పెడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. అంతే కాకుండా వాస్తవాలు వ్రాసినందుకు మీడియా పై తప్పుడు 'వ్యాఖ్యలు చేయటం బాధకరమని పేర్కొన్నారు. ఆరోపణలు చేసే వారికి చిత్తశుద్ధి ఉంటే ఆక్రమణల పై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని సూచించారు. తమ కుటుంబం పై తప్పుడు



ప్రచారం చేసిన వారి పై న్యాయపరంగా చర్యలు తీసుకుంటా మన్నారు.

# చెరువులలో అక్రమంగా మట్టి తరలిస్తే సహించేది లేదు

## - జిల్లా నీటిపారుదల సీ.ఈ. మంగళపూడి వెంకటేశ్వర్లు

**నేలకొండపల్లి, నేటి శుభోదయ :**
చెరువులలో మట్టిని అక్రమంగా తరలిస్తే సహించేది లేదని జిల్లా నీటిపారుదల శాఖ సీ.ఈ. మంగళపూడి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండలం లోని కట్టుకాచారం లో జరుగుతున్న చెక్ డ్యామ్ నిర్మాణం పనులను శుక్రవారం పరిశీలించారు. అధికారులకు, కాంట్రాక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెరువులలో వాణిజ్యం కోసం ఎవరైనా మట్టి కావాల్సి వస్తే ప్రభుత్వం కు రుసుం చెల్లించి అనుమతులు తీసుకుని మట్టి తీసుకెళ్లవచ్చునన్నారు. రైతులు ఎలాంటి రుసుము లేకుండా అనుమతులు తీసుకుని పొలాలకు తీసుకెళ్లవచ్చునన్నారు. కానీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా తరలిస్తే వారి పై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చెరువులు, రిజర్వాయర్ లలో నీటి మట్టం పెంపొందించేందుకు మట్టి పూడిక తీత అవసరం అన్నారు. అందుకే నిబంధనల మేరకు మట్టి తరలించేందుకు అనుమతులు తీసుకుని రైతులు తరలించు కోవచ్చునన్నారు. జిల్లాలో రూ.15 కోట్ల తో కట్టుకాచారాం, సధాశివాపురం, పైనంపల్లి, ఊట వాగుతండాలలో చెక్ డ్యామ్ నిర్మాణాలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ ల వలన ప్రతీ చెక్ డ్యామ్ పరిధిలో కనీసం 2 వేల ఎకరాల వరకు సాగు విస్తీరణం పెరుగుతుందన్నారు. సాంకేతిక కారణాల తో నిలిచిన జక్కేపల్లి, జాన్పాడండా చెక్ డ్యామ్ లపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. వీటి వలన



భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. వచ్చే మే నాటికి చెక్ డ్యామ్ ల నిర్మాణాలు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. నిర్మాణాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో నీటిపారుదల శాఖ లో ఖాళీగా ఉన్న పోస్టులను ఆగస్టు నాటికి భర్తీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చెక్ డ్యామ్ పరిశీలన లో రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుబూరు దయాకర్రెడ్డి, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డి, డీఈఈ పొట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రత్యేక కార్యక్రమంలో న్యావనంది బి ఎల్ ఏ -2 చురుకైన భాగస్వామ్యం

## - ఓటరు జాబితా పటిష్టీకరణ, పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు దిశానిర్దేశం


**నిజామాబాద్ రూరల్, నేటి శుభోదయ :**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్. ఐ. ఆర్ ప్రత్యేక కార్యక్రమలో భాగంగా న్యావనంది బీజేపీ బి. ఎల్. ఏ- 2గా పాల్గొన్నారు. కార్యక్రమంలో బూత్ స్థాయి పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించే అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా న్యావనంది మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, బి. ఎల్. ఏ లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు



# గోదావరిని ఎడారిగా మార్చిన పాపం రేవంత్, దుద్దిల్లలదే...

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని, నేటి శుభోదయ :**
కాళేశ్వరం ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను వెంటనే మూసివేసి గోదావరిలో నీటిని నిల్వ చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మంథని గోదావరి నీ సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నీ ఎడారిగా మార్చిన పాపం రేవంత్ రెడ్డి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ దే అని అన్నారు,వాతావరణ శాఖ ముందుగానే ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉంటుందని హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ మరమ్మతులు చేపట్టలేదని ఆరోపించారు. జూలై నెల ప్రారంభం కానున్నా గోదావరిలో నీటి నిల్వలు లేక ఎడారిని తలపించే పరిస్థితి ఏర్పడిందని, ప్రజలు గంగాస్నానం చేయ డానికి కూడా చెలిమెలు తవ్వుకునే పరిస్థితి



వచ్చిందని అన్నారు.మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని, కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రైతుల కంటే ఇసుక తవ్వకాలపైనే ప్రభుత్వం ఎక్కువ దృష్టి సారిస్తోందని కూడా విమర్శించారు.సన్న రకాల వరికి బోనస్‌ను ఏడు రకాలకే పరిమితం చేయడం వల్ల రైతులు నష్టపోతారని పేర్కొంటూ, నీటి కొరతతో ఈసారి వరి సాగు కూడా తీవ్రంగా ప్రభావితమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. తాగునీటి సమస్య కూడా తీవ్రరూపం దాల్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లను తక్షణమే మూసివేసి, అవసరమైన చోట సిల్ట్ తొలగించి గోదావరిలో నీటిని నిల్వ చేసే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలే తగిన సమయంలో సమాధానం చెబుతారని హెచ్చరించారు ,కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం

## - డి.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఓటర్ల నమోదులో భాగంగా పాత పాల్వంచ 46వ డివిజన్ లో సర్ లో పాల్గొన్న కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకం అని అర్హులైన ప్రతి ఒక్క ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీ.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పాత పాల్వంచ 46వ డివిజన్ 77 పోలింగ్ బూత్ పరిధిలోని గడియకట్టలో ఓటర్లకు దరఖాస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు ఆయన సతీమణి కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అర్హులైన ఓటరు ఏ ఒక్కరు కూడా తమ ఓటు హక్కును కోల్పో కూడదనీ, అర్హులైన వారి ఓట్లు ఎట్టి పరిస్థితులలోనూ రద్దు కాకుండా అధికారులు, బూత్ లెవెల్ అధికారి, బూత్ లెవెల్ ఏజెంట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఏ.లు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ఓటు హక్కు కల్పించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవికుమార్, బూత్ లెవెల్ ఆఫీసర్ చందర్కర్, బి.ఎల్.ఎ మసనం శరత్ బాబు, బూసి శ్రీను, యాటా నాని, గడదాసు దుర్గారావు , తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం




**ఖమ్మం, నేటి శుభోదయ :** ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని టిజివోస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. టీజీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఫ్యూచర్ సిటీ, కర్తల్, రంగారెడ్డి జిల్లాలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పెండింగ్ లో ఉన్న పీఆర్సీ (పిఆర్ సి ), 5 డీఏలు (డిఏలు) వెంటనే విడుదల చేయాలని, సాధారణ బదిలీలు, పదోన్నతులు, పదవీ విరమణల కారణంగా జిల్లా శాఖలు, కేంద్ర సంఘంలో ఏర్పడిన ఖాళీ పదవుల భర్తీ అనుమతించడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం కార్యాలయ భవన నిర్మాణం కొరకు హైదరాబాద్ జిల్లాలలో కేటాయించిన స్థలాలు, నిర్మాణ పురోగతి తదితర అంశాలపై చర్చించడం జరిగింది. పెండింగ్లో ఉన్న జిల్లాలోనూ వెంటనే యూనియన్ కార్యాలయం కు ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది. పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు, సీపీఎస్ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం జిల్లా టిజీఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి మాట్లాడుతూ ఉద్యోగులకు ఇన్సూరెన్స్ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ తొందర్లోనే అందేలా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు గంగవరపు నరేందర్, కార్యవర్గ సభ్యులు జాన్ పాటిల్ హాజరయ్యారు.

# గుంతల మయం.. గుండెల్లో భయం.

**ఏన్కూర్, నేటి శుభోదయ :** రేపల్లెవాడ నుంచి ఏన్కూరు మండల కేంద్రానికి వచ్చే రోడ్డు మార్గంలో రోడ్డు వెడల్పులో భాగంగా బుంగ వేయడం కోసం పెద్ద గోతినే తీశారు. దీంతో నాన ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారు. రాత్రి వేళలో గుంత కనపడక రోడ్లపై ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. గుంత అర్థం







కాక వాహనదారులు ప్రమాదాలు గురైన సందర్భాలు ఉన్నాయి. రాత్రి వేళల్లో ఈ మార్గంలో ప్రయాణించాలంటే అర చేతిలో ప్రాణం పెట్టుకుని వాహనాన్ని నడపాల్సిందే లేదంటే ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు అని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాచారం వెంకటేశ్వర స్వామి ఆలయం వెళ్ళాలంటే ఈ మార్గంలో వెళ్లాల్సిందే దీంతో భక్తులు, ప్రజలు, ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనాటికైనా సంబంధిత అధికారలు స్పందించి బుంగ గుంతను పూడ్చి పుణ్యం కట్టుకోవాలని వాహనదారులు

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్& మానిటరింగ్ కమిటీ ఎన్నిక



**మొయినాబాద్, నేటి శుభోదయ :** మొయినాబాద్ మున్సిపాలిటీ సురంగల్ 14 వార్డు చెందిన బేగరి రాజు కు ఇటీవల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఎస్సీ, ఎస్టీ అట్రాక్సిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా నెంబర్ గా నియమించడం జరిగింది.సందర్భంగా శుక్రవారం నాడు సురంగల్ గ్రామ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన యువ నాయకులు అందరూ కలిసి బేగరి రాజు ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనము నుండి ఎన్నో కష్టాలను అధిరోహించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం గత 20 సంవత్సరాల నుండి సామాజిక ఉద్యమ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ ప్రజలకు విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని చురుకైన పాత్ర పోషించడం జరిగిందని వారు అన్నారు మా ఊరికి లాంటి గుర్తింపు తేవడం ఎంతో గౌరవంగా ఉందని సురంగల్ గ్రామ ప్రజలు గర్వించదగ్గ విషయం అన్ని మీడియతో తెలిపారు ఈ కార్యక్రమంలో కందికొండ మహేష్ గౌడ్, చేగురి విజయ్ గౌడ్, మాల సునీల్, కుమ్మరి శ్రీనివాస్, ఉప్పరి సందీప్, సోమ నరేష్, పాశం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో పిడుగు పడి ఒకరి మృతి

**- మరొకరికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు..**



**సంగారెడ్డి ప్రతినిధి, నేటి శుభోదయ :** పాపం అనిల్ చిన్న వయసులోనే పై లోకాలకు వెళ్లిపోవడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది,.. వివరాలలోకి వెళితే సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడడంతో 25 సంవత్సరాల వయసు గల చింతకుంట అనిల్ అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు అతని వెంట ఉన్న ఆయన అల్లుడు సిద్ధార్థ కు కూడా తీవ్ర గాయాలు అయినందున ఆసుపత్రికి తరలించారని గ్రామ సర్పంచ్ ఓగ్గు శ్రీనివాస్ తెలిపారు. గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద పశువులను మేపుతుండగా మధ్యాహ్నం రెండు గంటల సమయంలో భారీ వర్షం పడిందని అదే సమయంలో పిడుగు పడటంతో చింతకుంట అనిల్ అక్కడికక్కడే మృత్యువు వొడిలోకి వెళ్లినట్లు అక్కడ ఉన్న వారు తెలిపారని సర్పంచ్ అన్నారు. గాయపడిన వ్యక్తిని ప్రభుత్వాసుకి తరలించినట్లు ఆయన అన్నారు. చిన్నతనంలోనే అనిల్ ఆయువు అర్ధాంతరంగా ముగియడంతో కుటుంబం బోరున విలపించింది... అనిల్ మరణం వెంకటాపూర్ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.. బాలుడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అనిల్ భౌతిక గాయాన్ని సదాశివపేట ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీలో ఉంచారు. సదాశివపేట ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశం కేసు నమోదు చేసుకుని ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది అని తెలిపారు

# నేడు కవిత సమక్షంలో తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ లో 500 మంది చేరిక.....



**నేరెడ్ మెట్, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో నేరెడ్ మెట్‌కు చెందిన పిట్ల విజయలక్ష్మి నేతృత్వంలో 500 మంది మహిళలు, యువకులు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీలో చేరనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ మేరకు శనివారం ఉదయం 10 గంటలకు మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని నేరేడ్మెట్ చౌరస్తాలో భారీ చేరికల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సేన సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో మహిళలు, యువత పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ఎంపీ వద్దిరాజు స్వగ్రామం ఇనుగుర్తిలో పాఠశాల నూతన భవనానికి భూమిపూజ

**- ఉన్నత, ప్రాథమిక పాఠశాలల భవనానికి రూ.6కోట్లు మంజూరు చేయించి, తన నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేసిన ఎంపీ రవిచంద్ర**





**ఖమ్మం, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో తాను చదువుకున్న పాఠశాలలు శిథిలావస్థకు చేరుకోవడాన్ని చూసి తట్టుకోలేక వాటికి నూతన భవన నిర్మాణానికి రూ. 7 కోట్లు మంజూరు చేయించారు. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్తగా అధునాతన భవనాన్ని నిర్మించేందుకు గాను శుక్రవారం భూమి పూజ జరిగింది. పాఠశాల ఆవరణలో ఎంపీ రవిచంద్ర పెద్దన్న వద్దిరాజు కిషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ పూజా కార్యక్రమానికి సర్పంచ్, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు హాజరయ్యారు. ఎంపీ రవిచంద్ర ఈ పాఠశాలలకు కొత్తగా భవనాన్ని నిర్మించడానికి గాను బీపీసీఎల్, ఎచ్పీసీఎల్, ఐఓసీఎల్, ఓఎన్జీసీ వంటి చమురు సంస్థల ఉన్నతాధి కారులతో పలు మార్లు సంప్రదింపులు జరిపి రూ.6 కోట్లు మంజూరు చేయించారు. అలాగే తన ఎంపీ నిధుల నుంచి కోటి రూపాయలు విడుదల చేశారు,మొత్తం 7 కోట్ల రూపాయలతో ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు కొత్త అధునాతన భవనాన్ని నిర్మిస్తారు. ఇందులో తరగతి గదులతో పాటు ప్రహారీ గోడ,మరుగుదొడ్లు నిర్మాణం జరుగుతుంది, తాగునీటి వసతి కూడా కల్పిస్తారు. ఎంపీ రవిచంద్ర తాను పుట్టినగడ్డలో విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలలు శిథిలావస్థకు చేరడాన్ని చూసి తట్టుకోలేక వాటికి కొత్త భవనాన్ని నిర్మించడానికి గాను తీసుకున్న చొరవ, చేసిన కృషిని ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, పెద్దలు,గ్రామస్తులంతా కొనియాడుతూ ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.భూమిపూజ కార్యక్రమంలో సర్పంచ్ కుమార స్వామి, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రామూర్తి, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీ వద్దిరాజు తమ్ముడు పెద్ద వెంకటేశ్వర్లు, అధికారులు, గ్రామ పెద్దలు చంద్రయ్య, గంజి శ్రీనివాస రెడ్డి, రాజేంద్ర రెడ్డి, గుజ్జునురి బాబురావు, వెంకన్న, బైరి అశోక్, వార్డు సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో ఘనంగా మొహర్రం పీర్ల పండుగ వేడుకలు

**- పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశా ఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పీర్లకు దట్టి సమర్పించి ప్రత్యేక ప్రార్థన చే సి ముస్లిం సోదరులతో కలిసి పీర్లముందు దుల ఆడిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకుడు కొంగర వి ష్ణువర్ధన్ రెడ్డి ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ జిల్లానాయకులు రమాకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరిఎల్లేష్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ సందర్భంగా రాష్ట్ర నా యకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రత్యేకగా హిందూ ముస్లిం భా య్ భాయ్ అంటూ అందరం కలిసి మెలిసి ఉండాలి అన్నారు మనమందరం భరతమాత బిడ్డలం కులమతాలకు అతీతంగా కలిసిఉండాలి అన్నారు అనంతరం ముస్లిం పెద్దలు శాలువాలతో ఘనం గా సన్మానించారు కార్యక్రమంలో మంచాల మండలం మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సలాం కాంగ్రెస్ పార్టీ మండలం నాయకుడు రావుల భాష గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్ ఆనంగల్ల జగన్నాథం కొండిగారి శ్రావణ్ కుమార్ పందిశేఖర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహగౌడ్ కంబాలపల్లి బుగ్గరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులుచిందం ఐలయ్య నుకం మల్లేష్ ముదిరాజ్ నూతన గంటి సైదులుముస్లిం సోదరులు మహమ్మద్ గలాబ్ మహమ్మద్ రఫిక్ మహమ్మద్ అజీమ్ మహమ్మద్ షాకెర్ తదితరులుపాల్గొన్నారు.

# జర్నలిస్ట్ గండమల్ల ఉపేందర్ కి ప్రెస్ క్లబ్ నివాళులు

**- పాడే మోసిన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు**

**తిరుమలాయపాలెం, నేటి శుభోదయ :** మండల జర్నలిజం రంగంలో తనదైన ముద్ర వేసిన సీనియర్ పాత్రికేయుడు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) తిరుమలాయపాలెం మండల ప్రెస్ క్లబ్ సభ్యుడు గండమల్ల ఉపేందర్ ఇక లేరనే వార్త స్థానిక పాత్రికేయ లోకాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి కన్నుమూశారు. ఆయన మరణంతో గండమల్ల ఉపేందర్ కుటుంబంలో ఒక విషాద ఛాయలు అలముకున్నాయి.కన్నీటి వీడ్కోలు పలికిన తోటి జర్నలిస్టులు:ఉపేందర్ మరణవార్త తెలియగానే టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ సభ్యులు, మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. శుక్రవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, కన్నీటి నివాళులర్పించారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కూరపాటి విజయకుమార్, గోవింద సురేష్, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణతో పాటు పాత్రికేయ మిత్రులు ఎలిమల్ల శ్రీనివాస్, కామల్ల వీరయ్య, కొండా ఉపేందర్, నాగరాజు, కూరపాటి ఉపేందర్, మెట్టు రుద్రరాజు తదితరులు ఉపేందర్ పార్థివదేహంపై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయనతో గడిపిన క్షణాలను, వృత్తిపరంగా ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ తోటి జర్నలిస్టులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎల్లప్పుడూ నవ్వుతూ, అందరితో స్నేహపూర్వకంగా ఉండే ఉపేందర్ అంత చిన్న వయసులోనే దూరమవ్వడాన్ని వారు జీర్ణించుకోలేకపోతున్నారు.అనాథలైన భార్యాపిల్లలు:ఉపేందర్ మృతితో ఆయన కుటుంబం ఒక్కసారిగా రోడ్డున పడింది. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తండ్రి ఇక లేడనే విషయాన్ని తెలుసుకుని ఆ పిల్లలు ఏడుస్తున్న తీరు, భర్త భౌతికకాయంపై పడి భార్య రోదిస్తున్న దృశ్యాలు అక్కడ ఉన్న ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి. ఉపేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ఈ పుట్టెడు దుఃఖాన్ని తట్టుకునే శక్తిని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మండల పాత్రికేయ లోకం తమ సెంటిమెంట్‌ను చాటుకుంది.



Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

# గంజాయి, డ్రగ్స్ ని అంతం చేయడమే బిఆర్ఆర్ లక్ష్యం

## - బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి.

**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో శుక్రవారం బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో బోడిద రామిరెడ్డి మాట్లాడుతూ,ఇబ్రహీంపట్నం పట్టణ ప్రాంతంలో అధికంగా ఇంజనీరింగ్ కళాశాలలు ,స్కూల్స్ పెద్ద ఎత్తున ఈ ప్రాంతంలో ఉండడం చేత చిన్న వయస్సు లో ఉన్న యువత గంజాయి డ్రగ్స్ లాంటి మారకద్రవేలకు ఆకర్షితులై తమ జీవితాలు నాశనం చేసుకోవడమే కాకుండా, తమ తల్లిదండ్రులకు అనేక విధాల శోకాన్ని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు అన్నారు. అదేవిధంగా గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలు, వాడడం చేత వాటి ప్రభావం దాదాపుగా మానవ శరీరంలో మూడు నెలల పాటు షాంపిల్స్ కనిపిస్తాయి అని వైద్యులు వైద్య నిపుణులు తెలుపుతున్నారు. అంటే ఈ మారకద్రవ్యాలు వారకడం ఎంత ప్రమాదకరమో మనకు తెలుస్తుంది. కనుక డ్రక్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఫౌండేషన్ సభ్యులు కష్టపడుతున్నారు అన్నారు. ఈరోజు మనం చూస్తున్నాం, గంజాయి డ్రగ్స్ లాంటి మారకద్రవ్యాలు షాపుల్లో చాక్లెట్ మాధురి గా ఆఫ్లైన్లో కావచ్చు ఆన్లైన్లో కావచ్చు ఏ పద్ధతిలోనైనా ఈ ప్రమాదకరమైనటువంటి మత్తు పదార్థాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయి అని ఆయన వాపోయారు. ఒకవేళ డ్రగ్స్ అమ్మిన వారు డ్రగ్స్ తీసుకుంటున్న వారిని కనుక గుర్తించినట్లయితే, వారికి బహుమతి ప్రమాణంగా 50వేల రూపాయలు బిఆర్ఆర్ ఫౌండేషన్ తరపున అందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛమైన సభ్యులు పాల్గొన్నారు.



# వరంగల్ సాక్షిగా శ్రామిక లోకం గుండె ఘోష

## - వృద్ధ కార్మికుల ప్రాణాలతో అధికారుల చెలగాటం.!
## - నీళ్ల ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన మహిళ కార్మికురాలు





**వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ :**
అజంజాహీ మిల్స్ భూముల వేలం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ ఓ సిటీలో మిల్లు కార్మికులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. 'అజం జాహీ మిల్స్ మాడిఫైడ్ వాలంటరి రిటైర్డ్–2002 కార్మికుల అసోసియేషన్ (ఎంవిఆర్ఎస్ )' ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ..వరంగల్ అజాం జాహి మిల్లు 318 మంది వృద్ధ కార్మికుల పట్ల కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కూడా) మరియు జిల్లా యంత్రాంగం అనుసరిస్తున్న మొండివైఖరి శుక్రవారం వరంగల్ నగరంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తాము వద్దని నెత్తీ నోరూ మొత్తుకుంటున్నా, సుప్రీంకోర్టు తీర్పులను బేఖాతరు చేస్తూ దౌర్జన్యంగా మిల్లు భూముల్లోనే వేలంపాట నిర్వహించాలని చూడటం అధికారుల అహంకారానికి పరాకాష్ట అని ఆగ్రహించారు.అనాడు తాను కార్మికుల పక్షాన ఉండే వాడినని, వారికి న్యాయం చేయడం తన బాధ్యత అన్నారు. అవసరమైతే తాను ఆ భూమిని కొనుగోలు చేసి కార్మికులకు చెందేలా చూస్తానని.అని నాడు మాట ఇచ్చి... కొండా దంపతులు నేడు చేసిందేమిటి అని అగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు ఎన్నికల ప్రచార సభలో కార్మికుల కష్టాలను చూసి చలించిపోయి, "మీకు అజాం జాహి మిల్లు భూముల్లోనే ప్లాట్లు ఇస్తాం, సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తాం" అని నాడు ముఖ్యమంత్రి బహిరంగంగా హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక వృద్ధ కార్మికులను రోడ్డున పడేయడం నమ్మకద్రోహం కాదా అని ఎద్దేవ చేశారు.? న్యాయం చేస్తానని చెప్పిన పాలకులు నేడు అధికారుల అక్రమ లేఅవుట్లను, వేలంపాటలను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు.తమ చట్టబద్ధమైన హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులను, నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం. అధికారుల దౌర్జన్యం, పాలకుల నిర్లక్ష్యం భరించలేక... వేలాది కోట్ల విలువైన కలెక్టరేట్ భవనానికి భూములిచ్చిన వృద్ధ కార్మికులు నెడు నిలువ నిడ లెక, మనస్తాపానికి గురైన కార్మికులు.

**వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు యత్నం**
వరంగల్ చరిత్రలోనే ఒక చీకటి రోజూ కార్మికులకు ఏ చిన్న ప్రమాదం జరిగినా, ఏ ఒక్కరి ప్రాణానికి నష్టం వాటిల్లినా దానికి ముమ్మాటికీ ఈ జిల్లా యంత్రాంగం "కూడా" అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని కార్మికులు హెచ్చరించారు.

**మిల్లు కార్మికుల యొక్క డిమాండ్లు**
1. జూన్ 26 దౌర్జన్యంగా నిర్వహిస్తున్న అజాం జాహి మిల్లు భూముల వేలంపాటను తక్షణమే నిలిపివేయాలి
2. ముఖ్యమంత్రి మరియు స్థానిక మంత్రులు నాడు ఇచ్చిన హామీ ప్రకారం... మిల్లుకు మిగిలి ఉన్న 20 ఎకరాల సొంత భూమిలోనే 318 మంది కార్మికులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ తక్షణమే ఉత్తర్వులు (జి.ఓ) జారీ చేయాలి.
3. కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి.కార్మికుల ప్రాణాలు పోయినా సరే భూములు అమ్ముకుంటామనే అధికారుల వైఖరిని శ్రామిక లోకం క్షమించదని ఆవేదన వ్యక్తం చెందాడు.

**మిల్లు వృద్ధ కార్మికులను అరెస్ట్ చేసిన పోలీసులు**
అరెస్ట్ అయిన వారు గద్దల సంజీవ, సింగిరెడ్డి యశోద, కొమ్ములు సందీప్ (అధ్యక్షులు), బాస్కుల హరి నారాయణ, ఎస్కే సూర్య భాను, గంగుల దయాకర్, ఐఎఫ్టియు నాయకులు, బటుల దాసు, అనుమసు మురళి, సింగరపు కోమల, కలకోట్ల యాదగిరి, పప్పు శ్రవణ్, రాయిని వెంకటేశ్వర్లు, పూజారి ఉప్పలయ్యా, పులిచెరి రాజు, అనుమండ్ల రమ్య, రామంచ వసంత, పప్పు సాంబలక్ష్మి తదితర కార్మికులను పోలీసులు అరెస్టు చేసి ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ట్రాఫిక్ పోలీసుల స్పష్టత

**నిజామాబాద్ జిల్లా, నేటి శుభోదయ :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నమోదయ్యే డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాలను జప్తు చేయడం,నిలిపివేయడంపై నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసు శాఖ స్పష్టత ఇచ్చింది.నందిపేటకు చెందిన న్యాయవాది మచ్చర్ల విజయ్ సామ్రాట్ సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చింది.మద్యం సేవించి వాహనం నడిపినంత మాత్రాన వాహనాన్ని జప్తు చేయడం లేదా నిరవధికంగా నిలిపి ఉంచడం లేదని అధికారులు తెలిపారు.తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను పాటిస్తూ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నప్పుడు,మద్యం సేవించని,చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తికి వాహనాన్ని అప్పగిస్తామని వివరించారు.వాహనదారుడు ఒంటరిగా ఉంటే,అతడి కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు సమాచారం ఇచ్చి వాహనాన్ని వారికి అప్పగిస్తామని తెలిపారు.ఎవరూ అందుబాటులోకి రాని పరిస్థితుల్లో వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఉంచుతామని,అనంతరం యజమాని ఆర్సీ,గుర్తింపు కార్డు,డ్రైవింగ్ లైసెన్స్ చూపితే వాహనాన్ని విడుదల చేస్తామని వెల్లడించారు.తెలంగాణ హైకోర్టు డబ్ల్యూపీ నెం. 1647/2021, డబ్ల్యూపీ నెం.38805/2025 తీర్పులతో పాటు తెలంగాణ మోటార్ వెహికల్ రూల్స్–1989లోని రూల్ 448–ఏ ప్రకారమే ఈ విధానం అమలు చేస్తున్నట్లు ట్రాఫిక్ ఏసీపీ కార్యాలయం తెలిపింది.దీంతో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వాహనాల జప్తుపై ప్రజలకు స్పష్టత లభించినట్లయింది.



# వరంగల్ మహనగర నూతన కమిషనర్గా టి.వెంకన్న

**వరంగల్ ప్రతినిధి, నేటి శుభోదయ :**
వరంగల్ మహా నగర ప్రజలు బల్దియా అధికారుల పరిపాలనాను తాజా నిర్ణయాలతో చారిత్రకంగా నగర అభివృద్ధికి మరింత వేగవంతం కావాలనే ఉద్దేశంతో పౌరులు ఆశిస్తుండగా రాష్ట్ర పరిపాలనాయ ంత్రాంగ ంలో భాగంగా పలువురు అధికారుల స్థానచలనం చేస్తూ జారీచేసిన తాజా ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతం హైదరాబాద్ మహానగర అభివృద్ధి సంస్థ (హెచ్ఎండీఏ)లో జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్గా పనిచేస్తున్న టి.వెంకన్నను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జిడబ్ల్యూఎంసి) మున్సిపల్ కమిషనర్గా నియమించారు.ఇప్పటివరకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జి డబ్ల్యూఎంసి) కమిషనర్గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ ని ఆ బాధ్యతల నుండి ప్రభుత్వం రిలీవ్ చేసింది. టి. వెంకన్న త్వరలోనే నూతన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించనున్నారు.నూతన కమిషనర్గా శుక్రవారం నియమితులైన వెంకన్న వరంగల్ జిల్లాకు చెందినవారు కావడం విశేషమని నగర ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# నందిపేట్ మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**నిజామాబాద్ జిల్లా, నేటి శుభోదయ :** రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సాయాన్ని నందిపేట్ మండలంలోని ఇద్దరు లబ్ధిదారుల కుటుంబాలకు శుక్రవారం అందజేశారు.మండలంలోని శాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మిత కుటుంబ సభ్యులకు రూ.60,000,బజార్ కొత్తుర్ గ్రామానికి చెందిన సాయమ్మ కుటుంబ సభ్యులకు రూ.18,500 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ వెంకటేష్ అందజేశారు. శాపూర్లో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హన్మండ్లు,కాంగ్రెస్ నాయకుడు అక్బర్, ఇతర పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.బజార్ కొత్తుర్లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపు ముత్యం,ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గంగారెడ్డి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ....ఆపద సమయంలో తమకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ....అర్హులైన ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# మృతుని కుటుంబనికి ఆర్థిక సహాయం అందజేత

## - సి ఎల్,శ్రీనివాస్ యాదవ్, వానరాసి వెంకటేష్

**తలకొండపల్లి, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో షావుకు మురళి 50 పిర్స్ వచ్చి మరణించడం జరిగింది. విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అతని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 రూపాయలు ఇవ్వడం జరిగింది.అలాగే ఉప్పల వెంకటేష్ ట్రస్టు ద్వారా వెల్జాల్ వారణాసి వెంకటేష్ 3000 మృతుని కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ రెహమాన్ మాజీ వార్డు సభ్యులు శివ విజయకుమార్,రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు



## మల్లయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి



**వరంగల్, నేటి శుభోదయ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని14వ డివిజన్ ఎస్సార్ నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షుడు పసులాది మల్లయ్య ను శుక్రవారం వర్ధన్న పేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పరామర్శించారు. ఇటీవల మరణించిన మల్లయ్య సోదరి రాసకొండ వెంకటమ్మ దశదినకర్మ ఎస్ఆర్ నగర్ లో జరుగగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హాజరై వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య తోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లావుల లలిత యాదవ్, నేరెళ్ల రాజు, కేతిరి రాజశేఖర్, ముడుసు నరసింహ, జంగం రాజు, రాజా పోషాలు, ప్రభాకర్, నర్సింగం, సమ్మక్క, సరోజన, హైమావతి, సలీం, పద్మ, సరిత, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

### - మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి: డా. బాలకృష్ణ



**ఏన్కూర్, నేటి శుభోదయ :** ఏన్కూర్ మండలంలో జూన్ 28వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల వైద్యాధికారి డా. బాలకృష్ణ తెలిపారు.ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.మండలంలోని అన్ని పోలియో కేంద్రాల్లో అవసరమైన మందులు, సిబ్బంది, ఇతర సౌకర్యాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సమీప పోలియో కేంద్రానికి చిన్నారులను తీసుకువచ్చి రెండు చుక్కలు వేయించాలని కోరారు.పోలియో నిర్మూలనలో ప్రజలందరూ సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డా. బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## కారేపల్లి మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ విస్తృత పర్యటన



**కారేపల్లి, నేటి శుభోదయ :** కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. కారేపల్లి కీ చెందిన సీనియర్ జర్నలిస్ట్ సామజిక వేత్త ఇందుర్తి సురేందర్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు విశ్వనాథ్ పల్లి గ్రామానికి చెందిన ప్రముఖ మేస్త్రీ వీరయ్య ఇటీవల మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కారేపల్లికి చెందిన తలకలపల్లి శ్రీనివాస్ ఇటీవల గాయపడడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఓదార్చారు. భాగ్యనగర్ తండా, డీబి సెంటర్ కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగి జర్పుల చంద్రు భార్య అంకి ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, వారి కుమారులు వీరన్న, నాగేష్ లను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వార్డు సభ్యులు భూక్య కిషన్, గుగులోత్ నాగేశ్వరావు, జర్పుల సందీప్, అజ్మీర మమత, కాంతారావు, రాజేష్, నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు, వాంకుడోత్ నరేష్, భూక్య రాంకిషోర్, గడ్డం వెంకటేశ్వర్లు, జర్పుల ప్రసాద్, లావుడియా లచ్చు, అజ్మీరా శంకర్, వంకుడోత్ మత్రు, బానోతు వెంకటియ, బానోత్ కోటి, గుగులోత్ హారు, వాంకుడోత్ విజయ్, గుగులోతు దళ్ సింగ్, నాయకులు భూక్య మోతిలాల్, కాకటి సాయి, జహిర్, అశోక్, భూక్య రాంకీ, చందావత్ నాగేష్, అశోక్, నాయవాది ధరవత్ చందు తదితరులు పాల్గొన్నారు.

## 28,29 న జరిగే రైతు మేళాను రైతులు వినియోగించుకోవాలి..

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- 150 స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్దతులపై అవగాహన ప్రదర్శనలు
- జూన్ 30న నిర్వహించే రైతు ఆశీర్వాద సభకు పకడ్బందీగా ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కు కట్టుదిట్టమైన భద్రత
- చింతకాని మండలం జగన్నాథపురం వద్ద స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం వద్ద ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి రైతు మేళా, ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజన శాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జూన్ 28, 29, 30 తేదీల్లో నిర్వహించే రైతు మేళాలో 150కు పైగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్య, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు పదతులు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వంటి విభిన్న రంగాలకు సంబంధించిన ప్రదర్శనలు రైతులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల రైతులు సద్వినియోగం చేసుకొని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.రైతులకు ప్రత్యక్ష అనుభవం కలిగేలా ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శనలు, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులపై ప్రత్యేక డెమోలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి రైతుల సందేహాలకు ప్రత్యక్షంగా సమాధానాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతు మేళాకు వచ్చే ప్రతి రైతుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, మరుగు దొడ్లు, వైద్య శిబిరాలు, భోజన వసతులు, సమాచార కేంద్రాలు, తగిన సంఖ్యలో కౌంటర్లు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులకు సౌకర్యాలను ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు.జూన్ 30న నిర్వహించే ముఖ్యమంత్రి రైతు ఆశీర్వాద సభకు భారీ సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఏర్పాట్లను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి విద్యార్థుల ప్రతిభకు పట్టాభిషేకం..

### - ఇందూరులో పురస్కారాల పండుగకు వేళాయె!



**నిజామాబాద్ జిల్లా, నేటి శుభోదయ :** నిజామాబాద్ నగరంలోని పద్మశాలి విద్యార్థినీ విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించే లక్ష్యంతో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ పద్మశాలి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పద్మశాలి విద్యార్థుల ప్రతిభా పురస్కారాలు 2025-2026 పాంప్లెట్లను శుక్రవారం పట్టణ పద్మశాలి సంఘంలో ఘనంగా ఆవిష్కరించారు.కమిటీ అధ్యక్షులు బీమర్తి రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ పాంప్లెట్ల ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండవత్రి రాజేందర్,కోశాధికారి మేక శ్రీనివాస్,ఉపాధ్యక్షులు క్యాతం జగన్మోహన్,తేలి ప్రదీప్,సిలివేరి గణేష్,సహాయ కార్యదర్శులు ఇరుమల శివలింగం,సురుకుట్ల భాస్కర్, అంకం రాజేందర్, ప్రచార కార్యదర్శి పల్నాటి రఘు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ దోర్నాల రవి,ఈసి మెంబర్లు శ్రీరామ్ దత్తాద్రి,వంగ గోవింద రాజు,గుండెల కృష్ణ,గంగుల దత్తు కుమార్,దాసరి ఆనంద్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి,ఇంటర్మీడియట్ (ద్వితీయ సంవత్సరం) పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన మన విద్యార్థులకు కమిటీ తరఫున ప్రథమ,ద్వితీయ,తృతీయ ప్రోత్సాహక అవార్డులను అందజేయనున్నారు. నిజామాబాద్ నగరంలోని 70 తర్పల (స్థానిక సంఘాల) పరిధిలో ఉన్న పద్మశాలి విద్యార్థులు మాత్రమే ఈ పురస్కారాలకు అర్హులు.అర్హత గల విద్యార్థులు తమకు వచ్చిన మార్కుల మెమో జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,సంబంధిత తర్ప అధ్యక్షుల లెటర్ ప్యాడ్‌పై వ్రాయించిన కుల ధృవీకరణ పత్రముతో కమిటీ వారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి.ముఖ్య గమనిక: అప్లికేషన్లు సమర్పించడానికి తేదీ 23-07-2026 వరకు మాత్రమే గడువు కలదు.గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు.అర్హులైన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిటీ కోరింది.

## కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుతో ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు





**షాద్నగర్, నేటి శుభోదయ :** చేగిరెడ్డి ఘనపూర్ గ్రామ ఉప సర్పంచ్ ఎరుకల నరసింహులు, వార్డు సభ్యులు మరియు పలువురు గ్రామ నాయకులు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్, సర్పంచ్‌లు శివమౌళి, రాంచంద్రయ్య, సత్యనారాయణ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ నరసింహులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును ప్రారంభించేందుకు చర్యలు చేపట్టడం తమను ఆకర్షించిందని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వానికి మరియు ప్రభుత్వానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాజకీయాల కంటే అభివృద్ధే ముఖ్యమని తాను విశ్వసిస్తున్నానన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ భేదాలు సహజమే అయినప్పటికీ, ప్రస్తుతం ప్రజల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సర్పంచ్ నరసింహులు, మాజీ డిప్యూటీ సర్పంచ్ రాములు, వి. నరసింహులు, వెంకటమ్మ, వి. కుమార్, యు. యాదయ్య, సి. నరసింహులు, సి. యాదయ్య, లక్ష్మన్, ఎన్. మహేందర్, ఈ. సత్తయ్య, రామకృష్ణ, యాదగిరి, మంజుల, శ్రీను, నరసింహులు, వి. రాములు, ఈ. యాదయ్య, వి. వెంకటయ్య, గణేష్, విఘ్నేష్, నంగి శేఖర్, తరుణ్, రవి, సాయిలు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు..

# హాజిపల్లిలో 'గ్రామ కంఠం' భూమి కబ్జా..!

## - దర్జాగా ఫెన్సింగ్ వేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్

**షాద్నగర్, నేటి శుభోదయ :** ఫరూఖ్ నగర్ మండలం లోని హాజిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది. గ్రామ కంఠానికి చెందిన స్థలాన్ని శంషాబాద్‌కు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దర్జాగా కబ్జా చేస్తున్నా అడిగేవారే కరువయ్యారని స్థానికులు మండిపడుతున్నారు.

**ప్రైవేట్ భూమి ముసుగులో కబ్జా**

సదరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌కు గ్రామ కంఠం స్థలానికి ఆనుకుని కొంత పట్టా భూమి ఉంది. దానికి ఫెన్సింగ్ వేసే నెపంతో, పక్కనే ఉన్న గ్రామ కంఠం భూమిని అందినకాడికి తన స్థలంలో కలిపేసుకుంటూ ఫెన్సింగ్ వేస్తున్నాడు. ఈ అక్రమ నిర్మాణాన్ని ఎవరైనా ప్రశ్నిస్తే "నీకేం సంబంధం?" అంటూ ఎదురుదాడికి దిగుతుండటంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పాలకవర్గంపై అనుమానాలు.. స్థానికుల ఆగ్రహం**

ఒక స్థానికేతరుడు వచ్చి గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తిని కాజేస్తుంటే.. గ్రామ పాలక వర్గం ఎందుకు మౌనంగా ఉంటున్నారని గ్రామస్థులు నిలదీస్తున్నారు. పాలకవర్గం కిమ్మనకుండా ఉండటం వెనుక ఉన్న అంతర్యమేమిటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కబ్జాను అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్



చేస్తున్నారు.

**గతంలో కాపాడిన భూమి మళ్లీ చేతులు మారుతోంది**

గతంలోనూ ఇదే భూమి కొందరు వ్యక్తుల అక్రమ ఆధీనంలో ఉండేదని గ్రామస్థులు గుర్తుచేస్తున్నారు. అప్పట్లో ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకులు ఎంతో రిస్క్ తీసుకుని, పద్ధతి ప్రకారం ప్రభుత్వ సర్వే చేయించి ఈ స్థలాన్ని కాపాడారని తెలిపారు. ఆ కష్టం మరువకముందే.. ఇప్పుడు మరో వ్యక్తి వచ్చి ప్రభుత్వ భూమిని చెరబడుతుంటే చూస్తూ తట్టుకోలేకపోతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే విచారణ జరిపి, ప్రభుత్వ భూమికి సరిహద్దులు నిర్ణయించి, కబ్జాదారుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని హాజిపల్లి ప్రజలు కోరుతున్నారు

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

## - కొప్పుల ప్రభావతి రెడ్డి



**ఏన్కూర్, నేటి శుభోదయ :** మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాధపురంలో జూన్ 30న నిర్వహించే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి కొప్పుల ప్రభావతి రెడ్డి పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించే వేదికగా ఈ సభ నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమానికి ఏన్కూరు మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళా సంఘాల నాయకులు కూడా అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# మాదకద్రవ్యాల నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించిన కొత్తూరు సిఐ

**షాద్నగర్ , నేటి శుభోదయ :** మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని కొత్తూరు సిఐ నరసయ్య అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీలో సంకల్ప సంస్థ తిరుపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిఐ నర్సయ్య,నాయకులు సుదర్శన్ గౌడ్,దేవేందర్ యాదవ్,కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచులు హాజరై మున్సిపాలిటీ వీధులలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిఐ నర్సయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సాయిబాబా,సర్పంచులు దయానంద్ గుప్తా,బాసు నాయక్,కొర్ర శాంతి శ్రీనివాస్, సుమిత్ర మల్లారెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాదారం నరసింహ




గౌడ్,సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,నాయకులు నాగరాజు చారి, కర్రోళ్ల సురేందర్,చిలకమర్రి నరసింహ, ప్రభాకర్ రెడ్డి,నరసింహ గౌడ్, షకీల్,వీరమోని శ్రీనివాస్ ముదిరాజ్, సిటీ కేబుల్ వెంకటేష్,రవి నాయక్, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్నారి ఆరాధ్యను ఆశీర్వదించిన ఆకుల, పొదిల, శీలంశెట్టి, తదితర ప్రముఖులు





**ఖమ్మం, నేటి శుభోదయ :** చిన్నారి ఆరాధ్యకు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, ప్రముఖులు పొదిల రవికుమార్, సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం, ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్ ప్రముఖులు చౌడం నర్సింహారావు, ఆకుల సురేష్, తదితరులు అక్షింతలు వేసి తమ ఆశీస్సులు అంద జేశారు. ఖమ్మం వాస్తవ్యులు నిమ్మల నవీన్-షామిల దంపతుల ముద్దుల తనయ ఆరాధ్య నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుక స్టేషన్ రోడ్డులోని హోటల్ శాంతిలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు గాంధీ, రవి కుమార్, వీరభద్రం, రమేష్, నర్సింహారావు, సురేష్ తదితరులు హాజరై అక్షింతలు వేసి ఆరాధ్యను ఆశీర్వదించి,ఆమె తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక మందిరం 9 వార్షికోత్సవం

**వైరా, నేటి శుభోదయ :**

వైరా లోని వరసిద్ధి వినాయక మందిరంలో శుక్రవారం 9వ వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు భక్తులు ఉదయం నుండి భక్తులు వరసిద్ధి వినాయక మందిరలో గోత్రనామాలతో పూజలు నిర్వహించారు ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యాలు సుప్రభాతం మంగళ తోరణం విఘ్నేశ్వర పూజ పుణ్యా వచనం మంత్రపుష్పం పంచామృతాములతో అభిషేకములు నిర్వహించారు.అనంతరం భక్తులకుతీర్థ ప్రసాదములు అందించారు.తదనంతరం 10 గంటలకు వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటలకు వరసిద్ధి వినాయక మందిరంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత రాష్ట్ర పిసిసి ప్రధానకార్యదర్శి కట్లరంగారావు ప్రారంభించారు. అనంతరం కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా వరసిద్ధి వినాయక మందిరంలో వినాయక ఉత్సవాలు మందిరలో ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగావార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారని ఈ మందిరంలో ముడుపులు కట్టి పూజలు నిర్వహిస్తే వారి అనుకున్న పనులు నెరవేరుతాయి అని ఉద్దేశంతో భక్తులు ప్రతి బుధవారం మరియు సంకటహ చతుర్థశి రోజున పూజ లు నిర్వహించి వారి వారి కోరికలు నెరవేర్చుకుంటున్నారని నెరవేరుతున్నయని కూడా ఆమె తెలిపారు పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం మహా పుణ్య కార్యక్రమము అని భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా వారి వారి కోరిక మేరకు ఏ కార్యం చేపట్టాలన్న ముందుగా వినాయకుని పూజతోనే ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు తాను కూడా



ప్రతి బుధవారం సంకటహర చతుర్థశి రోజున తప్పకుండా వరసిద్ధి వినాయక మందిరంలో వినాయకుని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నాని తెలిపారు. వరుసగా తొమ్మిది సంవత్సరాలుగా వార్షికోత్సవం నిర్వహిస్తున్న మందిర కమిటీ చైర్మన్ పుప్పాలఅనంతరామయ్యను మందిరి కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మందిరం సెక్రటరీ రంగా సత్యనారాయణ కోశాధికారి మాదినేని లక్ష్మణరావు షిరిడి సాయిబాబా మందిరకమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ లగడపాటి బోస్ తల్లపురెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు వినాయక మందిర కమిటీ సభ్యులు మోదుగు లక్ష్మయ్య రంగా సింహాద్రి మాదినేని రామనారాయణ రేచర్ల పుల్లయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ కట్ల నాగరాజురంగా వాసవి రాయపూడి రజిని కొ దుమూరి భాగ్యలక్ష్మి సుగ్గల మాధవి రాయపూడి వెంకటేష్ రాయలరోజ మిట్టపల్లి నరసింహారావు మిట్టపల్లి సుధ తదితరులు పాల్గొన్నారు

# వరసిద్ధి వినాయక మందిరంలో ఐదో వార్డు కౌన్సిలర్ కట్టా స్వరూప రాణి ప్రత్యేక పూజలు



**ఇబ్రహీంపట్నం, నేటి శుభోదయ :** వైరా వరసిద్ధి వినాయక మందిరంలో శుక్రవారం 9వ వార్షికోత్సవ సందర్భంగా మున్సిపల్ ఐదో వార్డు కౌన్సిలర్ శ్రీమతి కట్టాస్వరూప రాణి కృష్ణార్జున రావు ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ పొలిటికల్ కార్యదర్శి నూకల శ్రీనివాసరావు ఉదయం వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ వరసిద్ధి వినాయక మందిరం ఎంతో విశిష్టమైనదని కోరిన కోరికలు తీర్చే వరసిద్ధి వినాయకునిగా తొమ్మిది సంవత్సరాలుగా పూజలు అందుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం మందిర వార్షికోత్సవాలు మందిరంలో భజన కార్యక్రమాలు వినాయక ఉత్సవాలు నిర్వహిస్తూ మందిర కమిటీ సభ్యులు భక్తి మార్గంలో పయనిస్తున్నారని వారు తెలిపారు అనంతరం వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ రంగా సత్యనారాయణ కోశాధికారి మాదినేని లక్ష్మణరావు 12 వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనమా మల్లికార్జునరావు రంగాసింహాద్రి మందడపు వాసు రంగ వాసవి రాయపూడి రజిని సుగ్గల మాధవి మిట్టపల్లి సుధ కొదుమూరి భాగ్యలక్ష్మిపుప్పాల వెంకటేశ్వర్లు దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ వినాయక మందిరం కమిటీ సభ్యులు మోదుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో నూతన మహిళా క్లబ్ గా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆవని

## - ఎల్ సి ఎఫ్ ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు

**వైరా, నేటి శుభోదయ :** వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలో గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆవని నూతన క్లబ్ ను ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాం బాబు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచనల మేరకు వారి ప్రతిపాదనలతో మహిళ క్లబ్ ను నిరాడంబరంగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కూడా సేవా రంగంలో ముందుండాలని రాజకీయ రంగంలో కూడా రాణిస్తూ కూడా సేవా మార్గంలో కూడా మరింతగా సేవలందించాలని మహిళలే మహారాణులు గా సేవలు అందించాలని ఉద్దేశంతో మహిళా ను ఏర్పాటు చేయటం జరిగిందని ఎల్సీఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు పేర్కొన్నారు ఈ సందర్భంగా జిఎంటి కోఆర్డినేటర్ ఉండ్రు



శ్యాంబాబు మాట్లాడుతూ వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం లయన్స్ క్లబ్ కొణిజర్ల క్లబ్బును ఏర్పాటు చేశామని ఈరోజు మహిళ క్లబ్ ను కూడా జిల్లా 320ఈ గవర్నర్ మదన్మోహన్ రేపాల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సూచనలు మేరకు వైరాలో ఈరోజు మహిళా క్లబ్ ను ఏర్పాటు చేశామని మహిళలను కూడా అన్ని రంగాలతో పాటు లయన్స్ క్లబ్ సేవలను కూడా వారి సేవలను సమాజంలోఉపయోగించుకోవాలని ఉద్దేశంతో ఈ మహిళల క్లబ్ ను ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన స్పష్టం చేశారు అనంతరం మహిళ నూతన క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరాఆవని గా నామకరణం చేసిఈ రోజు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన క్లబ్ మహిళ అధ్యక్షులుగా గద్దె నీరజ ఉపాధ్యక్షులుగా పువ్వాళ జయశ్రీ సెక్రటరీగా సుగ్గల మాధవి జాయింట్ సెక్రటరీగా పైడిపల్లి శ్రావణి కోశాధికారిగా కొదుమూరి భాగ్యలక్ష్మిఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు పదిమందిని సభ్యులుగా చేర్చుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజియన్ సెక్రటరీ జిల్లా డైరీ అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేందర్ రావుజిల్లా ఉమెన్స్ కేర్ కోఆర్డినేటర్ మాదినేని సునీత నూతన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గొడుగు పంపిణీ



**వైరా, నేటి శుభోదయ :** నిరుపేదలకు సేవలందించాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ప్రధాన రహదారి వెంబడి చెప్పులు కుట్టుకొని జీవించే వ్యక్తికి లయన్స్ ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగును వితరణగా అందించడం జరుగుతుందని లయన్స్ రీజన్స్ సెక్రెటరీ, జిల్లా డైరీ అసోసియేట్ ఎడిటర్ పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు. నూతన సభ్యుడైన కొదుమూరి కోటేశ్వరరావు పుట్టినరోజు పురస్కరించుకొని గొడుగును పంపిణీ చేసినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతన సభ్యుడు ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా ఇంచార్జ్ గ్రంథి ప్రవీణ్ కుమార్, తాడికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు, బండారు కృష్ణారావు, చీకటిమల్ల చలపతి , జూలూరుపాడు మండల ఆర్యవైశ్య ప్రముఖులు మహంకాళి కృష్ణ, తొండెపు సుబ్బారావు, ఉడతా గోపాలరావు, ఉడత పూర్ణచంద్రరావు, కొదుమూరి భాను ప్రకాష్, పలువురు లయన్స్ సభ్యులు పాల్గొని గొడుగును పంపిణీ చేసిన అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పరిగి అభివృద్ధిపై కేటీఆర్‌కు ముకుంద నాగేశ్వర్ సూచన



**వికారాబాద్, నేటి శుభోదయ :** పరిగి నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ మంత్రి కేటీఆర్ వైఖరిని పునఃపరిశీలించాలని తెలంగాణ ఉద్యమనాయకుడు ముకుంద నాగేశ్వర్ కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నరేళ్ల పాలనలో పరిగి ప్రాంతానికి తగిన స్థాయిలో నీళ్లు, నిధులు, నియామకాలు అందలేదని ఆయన విమర్శించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఉద్యమకారుల ఆకాంక్షలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా పరిగి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోకపోవడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు, రైతులకు సాగునీటి సదుపాయాలు, ప్రజలకు మౌలిక వసతులు ఆశించిన స్థాయిలో చేరలేదన్నారు.భవిష్యత్తు తరాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకులు విమర్శలకే పరిమితం కాకుండా ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని ముకుంద నాగేశ్వర్ అభిప్రాయపడ్డారు. పరిగి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు

- **రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ కౌన్సిలింగ్**




**భద్రాచలం, నేటి శుభోదయ :** భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు డీఎస్పీ అరుణ్ కుమార్ శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్ల ప్రవర్తన, ప్రస్తుతం వారు అనుసరిస్తున్న జీవన విధానంపై డీఎస్పీ ఆరా తీశారు. అలాగే, వారు ఏయే కేసుల్లో నిందితులుగా ఉన్నారో వివరాలు తెలుసుకుని, భవిష్యత్‌లో వారి ప్రవర్తన ఎలా ఉండాలనే అంశంపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.గత నేరాలను పూర్తిగా విడనాడి, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని రౌడీషీటర్లకు సూచించారు. వారి కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి అలజడి సృష్టించకుండా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించే వారిని రౌడీషీటర్ల జాబితా నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. లేనిపక్షంలో చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బి ఎల్ వో లు వెంటనే విధులకు హాజరు కావాలని మేకల సారంగపాణి డిమాండ్



**సికింద్రాబాద్, నేటి శుభోదయ :** చాలా బూతులలో ఎస్ ఐ ఆర్ మొదలయ్యాక కూడా బిఎల్వోలు హాజరు కావడం లేదని వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని వారు విధులకు హాజరయ్యే విధంగా సూచనలు చేయాలని జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్ఎల్ఏ మేకల సారంగపాణి అధికారులను డిమాండ్ చేశారు. లేకుంటే మేము పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని మేకల సారంగపాణి అన్నారు. తక్షణమే రానివారు విధులకు హాజరుఅయ్యే విధంగా, లేకుంటే వారిని తప్పించి వేరే వారిని నియమించాలని మేకల సారంగపాణి అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా ఖచ్చితమైన సమయపాలనను పాటించి అన్ని రాజకీయ పార్టీలు సహకరించి ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నెల రోజుల సమయంలోనే పూర్తి చేయవలసిన బాధ్యత అధికారులపై ఉందని మేకల సారంగపాణి గుర్తు చేశారు ఈరోజు మెట్టుగూడ డివిజన్లో అన్ని బూతులలో ఎస్ ఐ ఆర్ జరుగుతున్న విధివిధానాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ ముదిరాజ్, నరేష్ మాదిగ, యుద్ధ వీర్, రమేష్, అంజన్న తదితరులు ఉన్నారు

# వికారాబాద్‌లో మొహర్రం ఉత్సవాల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్, నేటి శుభోదయ :** వికారాబాద్ పట్టణంలోని శివారెడ్డిపేట్‌లో మొహర్రం సందర్భంగా నిర్వహించిన పీర్ల ఊరేగింపు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలను పలకరించి, సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం పండుగ సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ద సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్& మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా నెంబర్ బేగరి రాజుకు ఘనంగా సన్మానం

**- సురంగల్ వివిధ రాజకీయ యువ నాయకులు**



**మొయినాబాద్, నేటి శుభోదయ :** మొయినాబాద్ మున్సిపాలిటీ సురంగల్ 14 వార్డు చెందిన బేగరి రాజు కు ఇటీవల రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఎస్సీ, ఎస్టీ అట్రాక్సిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రంగారెడ్డి జిల్లా నెంబర్ గా నియమించడం జరిగింది.సందర్భంగా శుక్రవారం నాడు సురంగల్ గ్రామ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన యువ నాయకులు అందరూ కలిసి బేగరి రాజు ను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనము నుండి ఎన్నో కష్టాలను అధిరోహించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం గత 20 సంవత్సరాల నుండి సామాజిక ఉద్యమ నాయకుడు దళిత రత్న అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఎస్సీ, ఎస్టీ ప్రజలకు విద్యా, వైద్యం ఉచితంగా అందించాలని చురుకైన పాత్ర పోషించడం జరిగిందని వారు అన్నారు మా ఊరికి లాంటి గుర్తింపు తేవడం ఎంతో గౌరవంగా ఉందని సురంగల్ గ్రామ ప్రజలు గర్వించదగ్గ విషయం అన్ని మీడియతో తెలిపారు ఈ కార్యక్రమంలో కందికొండ మహేష్ గౌడ్, చేగురి విజయ్ గౌడ్, మాల సునీల్, కుమ్మరి శ్రీనివాస్, ఉప్పరి సందీప్, సోమ నరేష్, పాశం ప్రవీణ్

# భవన నిర్మాణ కార్మికులకు అండగా ఎల్లప్పుడూ బీజేపీ ఉంటుంది

**- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్..**



**శేరిలింగంపల్లి, నేటి శుభోదయ :** శుక్ర వారంరోజు మసీద్ బండ బీజేపీ కార్యాలయంలో శ్రీ సాయి మేస్త్రి సంఘం అధ్యక్షులు, సంఘ సభ్యులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి కార్మికులకు అండగా ఉండాలని కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి మేస్త్రి సంఘం ఏర్పాటు చేయడం పై సంతోషం వ్యక్తం చేశారు, నియోజకవవర్గంలో అందరిని కలిసి అందరూ ఒక్కటి గా ఉండాలని సూచించారు, కేంద్ర ప్రభుత్వ ఈ శ్రమ్ కార్డులు పొందడం ద్వారా 2 లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమాయోజన సంవత్సరానికి 436 కడితే మరణించిన తదనంతరం కుటుంబం లోని నామినీకి 2 లక్షల రూపాయలు అందుతాయన్నారు. అలాగే ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ద్వారా సంవత్సరానికి 20 రూపాయలు కడితే ప్రమాదవశాత్తూ చనిపోయిన, శాశ్వత అంగవైలక్యం వచ్చిన బీమా డబ్బులు వస్తాయని తెలియజేస్తూ ఇలా అన్ని పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూసుకుంటామని హామీ ఇచ్చారు, మీకు ఎల్లపుడు అందుబాటులో ఉంటామని ఏ కష్టం వచ్చిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు, ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటేస్టేడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, సంఘం అధ్యక్షులు విశ్వేశ్వర్ రావు, పూర్ణ, దీపాల కొండయ్య, రోశయ్య, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, సామ్యులు మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్లో ఇందిరా మహిళా శక్తి చీరలు అందచేసిన గ్రూప్ అడ్మిన్ రూప రెడ్డి



**కొండాపూర్, నేటి శుభోదయ :** డివిజన్ ప్రేమనగర్ బి బ్లాక్ లోఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ రూప రెడ్డిమాట్లాడుతూఅలాగేకొండాపూర్ డివిజన్లో .300 వందలగ్రూప్ లకు కొండాపూర్ డివిజన్ ప్రేమనగర్ బి.బ్లాక్ లో గ్రూప్ సభ్యులు అందరూ ఇందిరా మహిళాశక్తి చిరలు తీసుకోవాలనిఎవరికి అందక కపోయినా ఇందిరమహిళా శక్తి గ్రూప్ లీడర్ రూప రెడ్డిని సంప్రదించండి. 9704354555. ఇంద్రమహిళా శక్తి చీరలకార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు.

# రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా సదాల వెంకట్ రెడ్డి



**రాజేంద్రనగర్, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా శివరాంపల్లికి చెందిన సదాల వెంకట్ రెడ్డిని నియమిస్తూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం నియామక పత్రాన్ని కార్తీక్ రెడ్డి వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు, సరికొత్త సాంకేతికతతో కూడిన డిజిటల్ సభ్యత్వ నమోదు ప్రక్రియకు పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శ్రీకారం చుట్టారని తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్ లో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. కాలనీల వారీగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాలని సూచించారు. సభ్యత్వం తీసుకున్న వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం వర్తిస్తుందని చెప్పారు.

# దక్షత డీ-అడిక్షన్ సెంటర్‌ను స్థానిక అధికారులతో కలిసి సందర్శించిన డీఎస్పీ అరుణ్ కుమార్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటి శుభోదయ :** భద్రాచలం డివిజన్ డిఎస్పి, తన సిబ్బందితో కలిసి ఈ రోజు భద్రాచలంలోని స్థానిక దక్షత డీ-అడిక్షన్ సెంటర్‌ను సందర్శించి, తెలంగాణా ప్రభుత్వం ద్వారా ఈగల్ టీం, హైదరాబాద్ వారు మంజూరు చేసిన ఆట వస్తువులైన కారమ్ బోర్డ్స్, చెస్ బోర్డ్స్ లను డీ-అడిక్షన్ సెంటర్ నిర్వాహకులకు అందజేసి, అక్కడ చికిత్స పొందుతున్న బాధితులతో మాట్లాడి, వారికి కాలక్షేపానికి, ఆట విడుపులకు ఆట వస్తువులను పంపిణి చేసినట్లుగా వివరించినారు.మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలను వివరిస్తూ మరియు మాదక ద్రవ్యాలు, మద్యం మరియు ఇతర మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం క్షీణించడమే కాకుండా, కుటుంబ జీవితం ముక్కలవుతుందని మరియు సమాజంలో గౌరవం పోతుందని హెచ్చరించారు. చికిత్స పూర్తి చేసుకున్న తర్వాత బాధితులు పాత అలవాట్లను పూర్తిగా విస్మరించాలని, ఆత్మవిశ్వాసం తో సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తమ బంగారు భవిష్యత్తు కోసం విద్య, ఉపాధి మరియు కుటుంబ బాధ్యతలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ నాగరాజు , ఎస్ ఐలు, స్వప్న, సతీష్ లు మరియు పోలీస్ సిబ్బంది, దక్షత డీ-అడిక్షన్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.